



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 271 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి శుక్రవారం 6 జూన్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# ఉద్యోగులకు రెండు డీఏలు..

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉద్యోగుల డిమాండ్లపై తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక డీఏ ఇప్పుడు చెల్లిస్తామని, మరో డీఏ 6 నెలల తర్వాత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. డీఏల వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందని భట్టి గుర్తుచేశారు. ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించి ట్రస్ట్ ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు. ఉద్యోగులు ఆరోగ్య బీమాకు ప్రతి నెల 500 రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం కూడా కొంత చెల్లిస్తుందని మంత్రి వర్గం తెలిపింది. ఉద్యోగులు, ప్రభుత్వం చెల్లించే డబ్బులను ట్రస్టులో జమ చేస్తామని పేర్కొంది. ఉద్యోగులకు సంబంధించిన బిల్లుల పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని, నెలల వారీగా క్లియర్ చేస్తామని భట్టి తెలిపారు. నెలకు 700 కోట్ల రూపాయలకు తగ్గకుండా ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో చేసిన ఉద్యోగుల బదిలీలను వెనక్కి తీసుకొస్తామని, ఉద్యోగులు నర్సింగ్ డైరెక్టరేట్ కోరారని.. కేబినెట్ అందుకు అంగీకరించిందని మంత్రులు తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగుల రిటైర్మెంట్ బెన్ ఫిట్స్ ను రూ.2 లక్షల వరకూ పెంచాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు అద్దెకు తీసుకున్న వాహన బిల్లులు చెల్లించాలని నిర్ణయించింది.

**తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు:**

కొత్తగూడెంలోని ఎర్త్ సైన్స్ వర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని నిర్ణయం

మహిళా స్వయం సహాయక బృంద సభ్యుల ప్రమాద బీమా చెల్లింపునకు నిర్ణయం

మహిళా స్వయం సహాయక బృంద సభ్యులు మరణిస్తే రూ.10 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయం

2024లో 385 మహిళా స్వయం సహాయక బృంద సభ్యులు మరణించారు

385 మహిళల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున బీమా పరిహారం

హామ్ విధానంలో గ్రామీణ రోడ్ల ఆధునీకరణకు నిర్ణయం

# మొక్కలు పెంచకుంటే జరిగేది ఇదే!



- ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్
- హైదరాబాద్ గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమం
- మొక్కల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు ధరించాల్సి వస్తుందని ఆవేదన

వివరాలు 2లో..

# ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ, బీఆర్ఎస్ నేత మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ఏఐజీలో వైద్యులు ఆయనకు వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు. ఆయనకు అనారోగ్యం అని తెలిసిన వెంటనే బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు,

వివరాలు 2లో..

# ఆసుపత్రిలో చేరిన మాగంటి గోపీనాథ్.. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం!




- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తీవ్ర అస్వస్థత, ఆసుపత్రిలో చికిత్స
- గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి హుటాహుటిన తరలింపు
- గుండె సంబంధిత సమస్యగా గుర్తించి చికిత్స అందిస్తున్న వైద్యులు
- ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపిన హరీశ్ రావు

హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. మాగంటి గోపీనాథ్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయనకు వైద్య

వివరాలు 2లో..

# సచివాలయంలో సొమ్మసిల్లి పడిపోయిన మంత్రి కొండా సురేఖ



- తెలంగాణ సచివాలయంలో మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత
- ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో కళ్లు తిరిగి పడిపోయిన మంత్రి
- వెంటనే ఆహారం అందించడంతో కోలుకున్న కొండా సురేఖ
- మంత్రిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం నాడు అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కేబినెట్ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆమె, సమావేశం ప్రారంభానికి ముందే కళ్లు తిరిగి పడిపోయారు. ఈ ఘటనతో సచివాలయ సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

వివరాల్లోకి వెళితే, మంత్రి కొండా సురేఖ ఉదయం నుంచి ఎలాంటి ఆహారం తీసుకోలేదని తెలిసింది. ఈ కారణంగానే ఆమె అస్వస్థతకు లోనై, సచివాలయంలోని తన ఛాంబర్ వద్దకు వెళుతుండగా సొమ్మసిల్లి పడిపోయినట్లు సమాచారం. మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయని తెలిసింది. వెంటనే అప్రమత్తమైన మంత్రి వ్యక్తిగత సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్స అందించి, ఆహారం అందజేశారు. కాసేపటికి కొండా సురేఖ తేరుకున్నారు.

ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రులందరూ సచివాలయానికి చేరుకున్నారు. మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు వెంటనే ఆమె వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

# చెరువు కబ్జాపై హైడ్రా ఉక్కుపాదం..

## మూడు భవనాలు నేలమట్టం



- అల్వాల్ చినరాయుని చెరువులో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన మూడు భవనాలను పడగొట్టిన హైడ్రా సిబ్బంది
- స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అధికారులు
- నిర్మాణదారులు, అధికారుల మధ్య స్వల్ప వాగ్వాదం

**హైదరాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్‌లోని అల్వాల్ పరిధిలో గల చినరాయుని చెరువులో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. హైడ్రా సిబ్బంది రంగంలోకి దిగి, చెరువు భూమిలో అక్రమంగా చేపట్టిన మూడు భవన నిర్మాణాలను కూల్చివేశారు. నిర్మాణదారులు అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది.

చినరాయుని చెరువుకు చెందిన ఎఫ్‌టీఎల్ పరిధిలో కొందరు వ్యక్తులు అక్రమంగా భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని స్థానికులు ఇటీవల హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన అధికారులు, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అక్రమ నిర్మాణాలను గుర్తించారు. ఈ క్రమంలో, గురువారం ఉదయం హైడ్రా సిబ్బంది భారీ బందోబస్తు నడుమ చినరాయుని చెరువు వద్దకు చేరుకుని, అక్రమంగా నిర్మిస్తున్న మూడు నిర్మాణాలను యంత్రాల సహాయంతో నేలమట్టం చేశారు. ఈ చర్యను నిర్మాణదారులు తీవ్రంగా వ్యతిరేకించారు. అయినప్పటికీ అధికారులు నిర్మాణాలను కూల్చివేశారు.

# ఐరాసలో పాక్‌కు కీలక పదవులు...

## ఖర్గే సహా కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం



- ఐరాసలో పాక్‌కు ఉగ్రవాద నిరోధక పదవులపై కాంగ్రెస్ ఫైర్
- ఇది దురదృష్టకరం, ఆమోదయోగ్యం కాదన్న ఖర్గే
- పాక్‌ను మళ్లీ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్ట్‌లో చేర్చాలని డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అండగా నిలవండని ప్రపంచానికి పిలుపుపాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, అలాంటి దేశానికి ఐక్యరాజ్యసమితి (ఐరాస) భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ నేత పవన్ ఖేడా ఈ పరిణామాలపై తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ చేస్తున్న ఉగ్రవాద పోరాటానికి ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.మల్లికార్జున ఖర్గే గురువారం 'ఎక్స్' వేదికగా ఈ అంశంపై సుదీర్ఘమైన పోస్టు చేశారు. పాకిస్థాన్‌కు ఇటీవల లభించిన ఆర్థిక సహాయ ప్యాకేజీలు, రుణాలను ఆ దేశం తన సైన్యంపైనా, భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంపైనా ఖర్చు చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పోషించే పాకిస్థాన్‌ను, ఉగ్రవాద బాధితురాలైన భారత్‌తో పోల్చడం సరికాదని ఖర్గే అన్నారు.

వివరాలు 2లో..

# బెంగళూరు తొక్కిసలాట: కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- ఆర్సీబీ విజయోత్సవాల్లో 11 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు
- బెంగళూరు తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు సుమోటో విచారణ
- రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన ఉన్నత న్యాయస్థానం
- తదుపరి విచారణను జూన్ 10వ తేదీకి వాయిదా



హైదరాబాద్ పెన్ పవర్:రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, ప్రభుత్వ తీరుపై ఆరా తీసింది.

అడ్వకేట్ జనరల్ సమర్పించిన స్టేటస్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకున్నామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. "మేము మా అభిప్రాయాలను అడ్వకేట్ జనరల్‌కు తెలియజేశాం. ఆయన దాఖలు చేసిన స్టేటస్ రిపోర్ట్‌ను రికార్డులోకి తీసుకున్నాం. ఈ సుమోటో కేసును రిట్ పిటిషన్‌గా నమోదు చేయాలని రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసు తదుపరి విచారణను జూన్ 10వ తేదీ మంగళవారానికి వాయిదా వేసింది.

చిన్నస్వామి స్టేడియం వద్ద వేలాది మంది అభిమానులు గుమికూడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దురదృష్టకర ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఘటన అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మృతుల కుటుంబాలకు తక్షణమే రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ ఘటనపై మేజిస్టీరియల్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## పవన్ ఇమేజ్ పెరిగిందా? తగ్గిందా? తూకం ఎటు వైపు ఉందంటే?

జనసేన అధినేతగా జనంలోకి వచ్చి అధికారాన్నిచేపట్టిన పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈరోజుకు గత ఏడాది ఎన్నికల ఫలితాలు వచ్చాయి. జనసేనకు హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు వచ్చింది. ఇరవై ఒక్క అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ గెలిచారు. దాదాపు పదిహేడు శాతం ఓటు బ్యాంకును కూడా సొంతం చేసుకుంది. తర్వాత చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టారు. కీలకమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖతో పాటు తనకు అత్యంత ఇష్టమైన అటవీ శాఖను అడిగి మరీ తీసుకున్నారు. తనతో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కేబినెట్ లో అవకాశం కల్పించారు.

**తనకు కేటాయించిన...**

తొలిసారి మంత్రి పదవి తీసుకోవడంతో కొన్ని రోజుల పాటు తనకు అప్పగించిన శాఖలపై పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి అధ్యయనం చేశారు. కేరళలో ఉన్న ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి కృష్ణతేజ్ ను తన టీంలోకి తెచ్చుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. గ్రామాల్లో రహదారులు, మంచినీటి సమస్యలను ప్రధానంగా తొలగించేందుకు ఒకింత పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెప్పాలి. పంచాయతీలకు నిధులు విడుదల చేయించడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులను నిర్మించి అటవీ పుత్రులకు అండగా తాను ఉన్నానన్న భరోసాను పవన్ కల్యాణ్ ఇవ్వగలిగారు. ఇక ఏనుగుల దాడి నుంచి పంటలను రక్షించేందుకు కర్ణాటక నుంచి కుకీ ఏనుగులను తెప్పించడంలో కీలకంగా వ్యవహరించారు.

**మౌనంగా ఉండటం...**

ఇక ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో పవన్ కల్యాణ్ కొన్ని నిర్ణయాల పట్ల మౌనంగా ఉండటం, ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోవడం ఒకింత ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేస్తుందనే చెప్పాలి. పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, తాను పవర్ లోకి వస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ప్రశ్నించే వారు ఎక్కువయ్యారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చినట్లు తనకు తాను ప్రకటించుకున్న పవన్ కల్యాణ్ ప్రశ్నల గురించి మానేశారు. ఆయన ప్రభుత్వ నిర్ణయాలకు తలూపటమే ఇప్పుడు విమర్శలకు తావిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇస్తున్న ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి పాటుపడకపోవడంపై పవన్ మౌనాన్ని సోషల్ మీడియాలో చాలా మంది తప్పుపడుతున్నారు.

**ప్రభుత్వంలో ఉండి...**

నిజానికి ప్రభుత్వంలో ఉండి బహిరంగంగా విమర్శించడానికి అవకాశం లేదు. అంతర్గత సమావేశాల్లోనే తనకున్న అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది. చంద్రబాబు కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండి బహిరంగంగా విమర్శలు చేస్తే అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది. ఎవరైనా ఇలాగేనే చేస్తారు. కానీ పవన్ కల్యాణ్ అంతర్గత సమావేశాల్లోనూ తలూపి రావడం వల్లనే ఈ విమర్శలు ఎక్కువయ్యాయని అంటున్నారు. ఆయన గత ఎన్నికల సందర్భంగా మాట్లాడిన మాటలు, ఇచ్చిన హామీలను ట్రోల్ చేస్తూ వైసీపీ నేతలు పవన్ కల్యాణ్ వెంట పడుతున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ నిజాయితీగా ఉన్నప్పటికీ, తన శాఖల విషయంలో మంచి పురోగతి సాధించినప్పటికీ ప్రశ్నించడం మానేసి ప్రజల్లో చులకనయ్యారంటున్నారు.

# మొక్కలు పెంచకుంటే జరిగేది ఇదే!

ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు నాటడంపై నిర్లక్ష్యం వహిస్తే, భవిష్యత్ తరాల వారు స్వచ్ఛమైన గాలి కోసం ఆక్సిజన్ మాస్కులు ధరించి తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో విఫలమైతే మానవాళి అనేక రకాల నూతన వ్యాధుల బారిన పడుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, మొక్కలు నాటడాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారానే పర్యావరణ సమతుల్యతను కాపాడుకోగలమని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందించగలమని ఆయన తెలిపారు. పర్యావరణ హిత చర్యలకు ప్రతి పౌరుడు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## ఏపీ పోలీసుల ఏఐ హ్యాకథాన్... డీటెయిల్స్ ఇవిగో!

**గుంటూరులో ఈ నెల 27 నుండి 29 వరకు ఏఐ హ్యాకథాన్**

**27న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం**

**ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం**

**పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలను వివరించిన గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో కృత్రిమ మేధస్సు సాంకేతికతతో పోలీసింగ్‌లో నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 27 నుండి 29 వరకు గుంటూరులో ఏఐ హ్యాకథాన్ నిర్వహించనుంది.

ఈ కార్యక్రమాన్ని 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుంటూరులోని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడంలో యువతరం తమదైన చొరవ చూపనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ శాఖ సమన్వయంతో నిర్వహించే ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం కల్పించారు.

దీంతో యువ ఇంజినీర్లు ఇందుకు సంబంధించి వర్క్‌ను ప్రారంభించారు. కార్యక్రమ నిర్వహణలో వారి పాత్ర, కృత్రిమ మేధ ఉపయోగాలు, పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలపై గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు వివరించారు.

## చంద్రబాబు బూట్లు తుడుస్తానన్న కొడాలి నాని ఎక్కడ?..

- **గుడివాడ ప్రజలకు కొడాలి వెన్నుపోటు పొడిచారన్న ఎమ్మెల్యే**
- **మంత్రిగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడ్డారని విమర్శ**
- **ఇంకా నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు**
- **వైసీపీ నేతలు రోడ్లపై డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం**
- **గుడివాడ అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక**

**హైదరాబాద్ పెన్ పవర్:** గుడివాడలో తాను ఓడి, కుప్పంలో చంద్రబాబు విజయం సాధిస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడమే కాకుండా.. చంద్రబాబు బూట్లు శుభ్రం చేస్తానని గతంలో సవాల్ విసిరిన మాజీ మంత్రి కొడాలి నాని ఏడాది కాలంగా ఎక్కడ దాక్కున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రశ్నించారు. నిన్న గుడివాడ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడాలి నాని గుడివాడ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, దానికి ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. మంత్రిగా ఉన్న సమయంలో నాని అధికారాన్ని దుర్వినియోగం చేసి అవినీతి ద్వారా భారీగా సొమ్ము కూడబెట్టుకున్నారని ఎమ్మెల్యే రాము ఆరోపించారు. చేసిన తప్పులకు సిగ్గుపడి, పశ్చాత్తాపం చెందాల్సింది పోయి ఇంకా నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గుడివాడ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు సాగించిన అరాచకాలు, దుర్మార్గాలకు గత సంవత్సరం ఇదే రోజున ప్రజలు తమ ఓటు ద్వారా సరైన తీర్పు ఇచ్చారని, దానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి 'వెన్నుపోటు దినం' అంటూ రోడ్ల మీదకు రావడం దారుణమన్నారు.

గడిచిన 20 ఏళ్లుగా గుడివాడ శాసనసభ్యుడిగా కొడాలి నాని అవలంబించిన మోసపూరిత, వెన్నుపోటు రాజకీయాలకు ఆయన జవాబు చెప్పగలరా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వ వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి, అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ఇప్పుడు రోడ్లెక్కి నాటకాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గుడివాడ నియోజకవర్గంలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవాలని ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

కడపలో జరిగిన మహానాడుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి, గుడివాడలో తాను సాధించిన విజయానికి అభినందనలు తెలియజేశారని, ఇది తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

## ఐరాసలో పాక్‌కు కీలక పదవులు... ఖర్గే సహా కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం

- మొదటి పేజీ తరువాయి

ఐరాస భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక కమిటీకి పాకిస్థాన్‌ను వైస్ ఛైర్మన్‌గా నియమించడం, అలాగే 2025 సంవత్సరానికి గాను తాలిబన్ ఆంక్షల కమిటీకి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడాన్ని ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. "ఇది పూర్తిగా దురదృష్టకరం, అవగాహన రాహిత్యంతో కూడుకున్నది, ఏమాత్రం ఆమోదయోగ్యం కానిది" అని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు ఆర్థిక సహాయం అందకుండా నిఘా పెట్టేందుకు పాకిస్థాన్‌ను మళ్లీ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్ట్‌లో చేర్చాలన్న భారత్ డిమాండ్‌లోని సహేతుకతను ప్రపంచ దేశాలు గుర్తించాలని ఖర్గే కోరారు. ఇది కేవలం భారత్ కోసమే కాదని, అంతర్జాతీయ సమాజం ప్రయోజనాల కోసం కూడా అవసరమని ఆయన స్పష్టం చేశారు.

మోస్ట్ వాంటెడ్ ఐ
ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ పాకిస్థాన్‌లోనే హతమయ్యాడన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

అంతకుముందు, ఇదే అంశంపై కాంగ్రెస్ నేత పవన్ ఖేడా కూడా స్పందించారు. ఉగ్రవాద నిరోధక కమిటీకి పాకిస్థాన్ నాయకత్వం వహించడాన్ని ఆయన తప్పుపట్టారు. "జూన్ 4వ తేదీన తాలిబన్ ఆంక్షల కమిటీకి పాకిస్థాన్ వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైంది. ఇది మన విదేశాంగ విధానంలో ఒక విషాదగాథ. అసలు ప్రపంచ దేశాలు దీనికి ఎలా అనుమతించాయి?" అని ఆయన సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు.

## బహుశా ఆయనకు ఉన్నంత అర్హత నాకు లేదేమో!

- మొదటి పేజీ తరువాయి

వంతు కృషిగా వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి రాష్ట్రంలో కనీసం కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన ప్రకటించారు. అడవుల్లో కార్చిచ్చులను నివారించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

ఈ సందర్భంగా పర్యావరణవేత్త కుమెర అంకారావు సేవలను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "14 ఏళ్ల వయసులో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఒక పక్షి చనిపోవడం చూసి చలించిపోయి, మూడు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణకు అంకితమైన కుమెర అంకారావు గారి నిబద్ధత ప్రశంసనీయం. ఆయనకున్నంత అర్హత బహుశా నాకు లేదేమో అనిపిస్తుంది" అంటూ పవన్ వినమ్రంగా వ్యాఖ్యానించారు. నల్లమల అడవుల పరిరక్షణ కోసం అంకారావు చేస్తున్న కృషి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. అటువంటి వ్యక్తిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, అధికారులకు పవన్ ధన్యవాదాలు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు స్ఫూర్తి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "చెట్టు-నీరు" వంటి కార్యక్రమాల ద్వారా చంద్రబాబు పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని, ఆయన మార్గదర్శకత్వంలో పర్యావరణ మంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. "ప్రస్తుతం అటవీ, పర్యావరణ శాఖల బాధ్యతలు నా వద్ద ఉన్నాయి. వచ్చే ఏడాది ఇదే సమయానికి కోటి మొక్కలు నాటడమే కాకుండా, అడవుల్లో కార్చిచ్చులను అరికట్టి, గొర్రెలు, మేకల కాపరులకు అవగాహన కల్పించి, అడవుల నరికివేతను తగ్గించి, అప్పుడు మరింత అనుభవంతో మీ ముందుకొచ్చి మాట్లాడతాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.

చెట్లు మన జీవితంలో ఎంత కీలకమో వివరిస్తూ, "ఒకప్పుడు ఇళ్లకు దారి చెప్పాలంటే మర్రిచెట్టునో, గోరింటాకు చెట్టునో ఆనవాలుగా చెప్పేవాళ్ళం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. చెట్లు లేని జీవితాన్ని ఊహించుకోలేం. అవి కేవలం పక్షులకే కాదు, ప్రతి ఒక్కరికీ ఆధారం" అని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో

50 శాతం పచ్చదనం సాధించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యాన్ని చేరుకోవడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి గారు మా అందరికీ రాష్ట్రంలో 33 శాతం కాకుండా, 50 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలని లక్ష్యం నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ పరిరక్షణలో, అటవీ సంరక్షణలో, నగర వనాల్లో తలమానికంగా నిలపడానికి మనమందరం కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చే సూచనలు, సలహాలు స్వీకరించి, వచ్చే ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుని ఆయన మెప్పు పొందేలా పనిచేస్తామని పవన్ కల్యాణ్ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఉద్యోగులకు రెండు డీఏలు..

సన్న వడ్లకు రూ.500 బోనస్ కొనసాగింపు
ప్రతీ గ్రామానికి బీటీ రోడ్లు వేయాలని నిర్ణయం
రెండు సంవత్సరాలలో రోడ్లు నిర్మిస్తాం
మెట్రోను విస్తరించడానికి కేబినెట్ నిర్ణయం
86.1 కిలోమీటర్లు.. 19 వేల 75 కోట్లతో మెట్రో విస్తరణ: పొంగులేటి

## ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

- మొదటి పేజీ తరువాయి

ఇతర నేతలు హుటాహుటిన ఏఐజీ హాస్పిటల్?కు వెళ్లారు. కొన్ని నెలలుగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కిడ్నీ సమస్య కూడా ఆయన అనారోగ్యానికి కారణమైంది. ఏఐజీ ఆసుపత్రిలో గతంలో చికిత్స తీసుకున్న ఆయన కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. గురువారం ఆయన ఉన్నట్టుండి అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయనను గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు.

## ఆసుపత్రిలో చేరిన మాగంటి గోపీనాథ్.. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం!

- మొదటి పేజీ తరువాయి

సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వార్తలు వస్తున్నాయి. వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్నారు. వారు గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, మాగంటి గోపీనాథ్‌కు ప్రస్తుతం ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

## బెంగళూరు తొక్కిసలాట: కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

విచారణకు కూడా ఆదేశించారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు వస్తారని ప్రభుత్వం ఊహించలేకపోయిందని ఆయన అన్నారు.

ఈ విషాద ఘటనపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రతిపక్ష నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ దుర్ఘటన "హృదయ విదారకం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. మరోవైపు, జేడీ(ఎస్), బీజేపీ నేతలు మాత్రం ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపిస్తూ, బాధ్యుల రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రస్తుతం ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవడంతో ప్రభుత్వ స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## అంబటి రాంబాబుపై పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీసులను బెదిరించినందుకు కేసు నమోదైంది. గుంటూరులో నిన్న వైసీపీ నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొన్న అంబటి రాంబాబుకు పోలీసులతో వాగ్వాదం జరిగింది. పోలీసులు నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడంతో అంబటి రాంబాబు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర పదజాలంతో విమర్శించారు.

అంబటి రాంబాబు ప్రవర్తనపై ఒక పోలీస్ అధికారి తీవ్రంగా స్పందించారు. ఒకరినొకరు తీవ్రంగా నిందించుకుంటూ, వేలు చూపిస్తూ ఘర్షణకు దిగారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో, విధులకు ఆటంకం కలిగించారని పేర్కొంటూ పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో అంబటి రాంబాబుతో పాటు మరికొందరు వైసీపీ నాయకులపై సెక్షన్ 353 కింద కేసు నమోదు చేశారు.

# పార్టీ బలోపేతం కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ పేరును వాడుకో రాదు
- మండల టీడీపి అధ్యక్షుడు ముక్కలి రమేష్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 5:**తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ముందుకు రాని కొంతమంది నాయకులు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్న కారణంతో పార్టీ అధికారం చలాయిస్తుందన్న భావనతో మండల అధ్యక్ష పదవిపై స్పందిస్తూ సమావేశాలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని మండల టీడీపీ అధ్యక్షుడు ముక్కలి రమేష్, ప్రధాన కార్యదర్శి పొత్తూరు కొండలరావు విమర్శించారు.

జీకే వీధి మండలంలోని గూడెం కొత్త వీధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, పార్టీకి నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి మన్నించదగినవారని, అలాంటి వారికే ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ నియమాలకు లోబడి అందరూ పనిచేయాలన్నదే తమ సూచన అన్నారు.ఇక గత బుధవారం నిర్వహించిన కూటమి సమావేశానికి చాలామంది పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వకుండానే, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను పక్కన పెట్టి కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ పేరు వాడటం శోచనీయం అని విమర్శించారు.పార్టీకి సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు అధిష్టానం ఆధ్వర్యంలోనే తీసుకోబడతాయని స్పష్టముచేశారు.మండల అధ్యక్షుని ఎంపిక వంటి కీలక నిర్ణయాలు పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి యొక్క నేతృత్వంలో జరుగుతాయని తెలియజేశారు. పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకున్నా అందరూ కట్టుబడి పనిచేయాలని సూచించారు.ముఖ్యంగా మండలంలోని 16 పంచాయతీలకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఒకతాటిపైకి వచ్చి కలసికట్టుగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసమే ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, ప్రధాన కార్యదర్శి పొత్తురు కొండలరావుతో పాటు, క్లస్టర్ ఇన్చార్జ్ వడేలు పాండురాజు, నాయకులు పోతురాజు గోవిందు, పోతురాజు కృష్ణారావు, నలుగురు బై శెట్టి సుందర్ రావు, యూనిట్ ఇన్చార్జ్ తిరుపల్లి మన్మధరావు, బూత్ ఇన్చార్జిలు మొట్టడం రాజబాబు, లువ్వాబు మత్స్య రాజు, కొండెముల గోవిందు, నైని బోధరాజు, ముర్ల నీలేంద్రం తదితరులు పాల్గొన్నారు. మహిళా కార్యకర్తలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

# తానం గ్రామంలో పరదేశి నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది సంబరాలు.







**పరవాడ ( పెన్ పవర్ )జూన్ 5:** మండలం , తానం గ్రామంలో జనసేన పార్టీ నాయకుడు వర్రి పరదేసి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సంబరాలను అట్ట హాసంగా నిర్వహించారు. సంక్రాంతిని తలపించే విధంగా తప్పెటగుళ్ళు, ముగ్గులు పోటీలు, నృత్యాలు, బాణాసంచ కాల్చి సందడి చేశారు. పురవీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల ప్రసాదు ముఖ్యఅతిథిగా పాల్గొని కూటమి నాయకులను కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. నాయకులు కార్యకర్తలు టిడిపి జనసేన బిజెపి పార్టీల జండాలను చేత పట్టుకొని రెపరెపలాడించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు సిరిపురపు అప్పలనాయుడు, మోటూరు సన్యాసినాయుడు, చింతకాయల ముత్యాలు, బొద్దపు శ్రీను కాసులు, పిల్లా శివ కుమార్, వర్రీ అప్పలనాయుడు, ఆర్కే నాయుడు, వర్రీ అప్పారావు, శేఖర్, వెన్నెల నర్సింగరావు, అజయ్, స్థానిక ఓటమి నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెర్లోపాలెం నుండి జనసేన పార్టీలో చేరిన 20 వైసిపి కుటుంబాలు.....

- పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి....
- రాజాన వీర సూర్య చంద్ర.....



**నాతవరం, పెన్ పవర్ (జూన్ 05):** మండలంలో గల చెర్లోపాలెం గ్రామానికి చెందిన వైసిపినాయకులు మాకిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో వైసిపికి చెందిన 20 కుటుంబాలు గురువారం జనసేన పార్టీలో చేరాయి.వీరికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ బలోపేతమై లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గన్నారు.

# వాల్తేరు డివిజన్ తో కూడిన రైల్వే జోన్

- నెరవేరుతున్న విశాఖ వాసుల కల.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 5 :**విశాఖ వాసులకు కేంద్ర ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. విశాఖ కేంద్రంగా ఏర్పడ నున్నవిశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ గా సందీప్ మాథూర్, ప్రస్తుత (సిగ్నల్ మాడర్నైజేష న్)/రైల్వే బోర్డ్ ను కేంద్ర ప్రభుత్వం నియమిం చింది. ఫలించిన ఎం.పీ.భరత్ కృషి,విశాఖ కేం ద్రంగా ఏర్పడనున్నవిశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ ను నియమించాలి అని జనవరి 21 వ తేదీన విశాఖ ఎంపీ శ్రీభరత్ రైల్వే మినిస్టర్ కు లేఖ ద్వారా వివరించారు. విశాఖ రైల్వే జోన్ కు సంబంధించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి అంటే ఖచ్చితంగా జనరల్ మేనేజర్ ను నియమించాలి అని ఎంపీ శ్రీభరత్ లేఖ ద్వారా విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం లేఖ కు స్పందిస్తూ విశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ ను ఈ సందర్భంగా నియమించింది. విశాఖ వాసుల కల తీరనుంది. - విశాఖ ఎంపీ భరత్ ,విశాఖ రైల్వే జోన్ ప్రతి విశాఖ వాసి కల అని, అది తీరేందుకు కృషి చేస్తున్నాను అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఇప్పటికే వాల్తేరు డివిజన్ తో కూడిన రైల్వే జోన్ మనకు సాకార మైంది అని, అంతే కాకుండా త్వరితగ తిన గజెట్ నోటిఫికేషన్ కూడా వచ్చేలా కృషి చేస్తానని ఎం.పీ.భరత్ తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ డి.ఆర్.యు.సి.సి మెం బెర్ చలసాని గాంధీ, మరియు ఇతర రైల్వే సంఘ నాయకులు ఎం.పీ.భరత్ కు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తరిమికొట్టాలని పిలు పు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 5. :** "బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్" నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తరిమికొట్టి ప్రత్యా మ్నాయ వస్తువులను వినియోగిస్తూ పర్యావర ణాన్ని పరిరక్షించుటకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు విశాఖ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. గురు వారం ఆయన జీవీఎంసీ 96వ వార్డు పరిధిలోని పెందుర్తి లో గల ఆదిత్య నగర్ పార్కులో ప్రపం చ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావ రణ పరిరక్షణపై ఆదిత్యనగర్ నివాసులతో కలసి అవగాహన కార్యక్రమంలో పాల్గొని పార్కులో మొక్కలను నాటి అందరికీ స్ఫూర్తిని కలిగించారు.నగర మేయర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా "బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్" నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తరిమికొట్టాలని పిలు పునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడితే మనల్ని మనం కాపాడుకున్నట్లేనని, నేడు ప్రతీ ఒక్కరూ ప్రతి కొనుగోలుకు ప్లాస్టిక్ వస్తువుపై ఆధారపడు తూ నిత్యం ప్లాస్టిక్ వినియోగానికి బానిసలైపో తూ, అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. ఈ ప్లాస్టిక్ వినియోగం వలన జల జీవరాసులు భూమి మీద నివసించే జీవరాశులతో పాటు మానవాళికి ఈ భూమికి హాని జరుగుతుం దన్నారు. ప్రకృతికి, పర్యావరణానికి హాని కలుగకుండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి స్వస్తి పలుకుతూ మన ప్రకృతిని కాపాడుకొని ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని భావితరాలకి అందించాలన్నారు. మనం నిత్యజీవితంలో వాడుతున్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, ప్లేట్లు, కప్పులు, స్పూన్లు ఇతర ప్లాస్టిక్ వస్తువులు తిరస్కరించి వాటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించేలా ప్రజలు అవగాహ న కలిగిఉండాలని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని నెరవేరు ద్దామన్నారు. అనంతరం ఆదిత్యనగర్ నివాసి తులు, అధికారులతో కలసి పర్యావరణ పరిరక్షణకు అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ కె.హేమావ తి, ఎ.ఎమ్.ఒ.హెచ్ బి.అప్పలనాయుడు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు కె.ప్రవీణ్ కుమార్, సహాయక ఇంజినీరు రాజశేఖర్, సచివాలయ కార్యదర్శులు, యుసిడి సిబ్బంది, ఆదిత్యనగర్ నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

# మాకవరంలో మొక్కలు నాటిన కొణతాల






**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 5:**అనకాపల్లి మండలం మాకవరం గ్రామములో సామాజిక వన విభాగం అనకాపల్లి రేంజ్ వారి ఆధ్వర్యంలో.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ గారు, విచ్చేసి గ్రామస్తులందరితో కలిపి మొక్కలు నాటారు

ఈ సందర్భంగా శ్రీ కొణతాల రామకృష్ణ గారు మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో ఎక్కువగా మైనింగ్ జరుగుతున్న ప్రాంతం క్వారీలు, క్రషర్లు ఓనర్లు బాధ్యతాయుతంగా మెలుగుతూ ఒక్కొక్క క్వారీ, క్రషర్ యాజమాన్యం 100 మొక్కల చొప్పున దత్తత తీసుకొని ఒక సంవత్సరం కాలం పాటు మొక్కల పరిరక్షణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు నాయకులు , కార్యకర్తలు సామాజిక అడవులు పెంపొందే విధంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో అందరూ కూడా మొక్కలు నాటాలని అన్నారు పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నుంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని అన్నారు ఇక్కడ ప్రభుత్వ స్థలం ఎక్కువగా ఉంది కాబట్టి ఇక్కడ గ్రామానికి అవసరమగు సోలార్ విద్యుత్ ప్లాంట్ ను తీసుకు వస్తున్నామని అన్నారు , మైనింగ్ ఎక్కువగా జరుగుతున్న 12 గ్రామాలలో, ప్రభుత్వ పాఠశాలలలోనూ ఆర్వో వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తామని అన్నారుమాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ గారు, కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర గారు, డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ గారు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పచ్చి కూర రాము, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్ గారు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నూకరాజు గారు, సర్పంచ్ మొయ్య భవాని నూకరాజు గారు ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కర్రి బాబి, జనసేన మండల నాయకులు గంగాపురం జగదీష్ బంటు రవి, శెట్టి అర్జున్, దాసరి రాజు కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రము లో పాల్గొన్నారు

# మొక్కలు నాట్టుద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం





- ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ పి సత్యనారాయణ.
- ఎంపిడిఓ వి సత్యనారాయణ మూర్తి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 05.**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలోను, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కుల వద్ద ఎంపీపీ అరిసెల సీతమ్మ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, టిడిపి నేతలు కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ పిలుపుతో జిల్లాలో మూడు లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మానవుడు తన స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రకృతి వనరులను విచక్షణారహితంగా వాడుకోవడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. మనం చేసే పనులే మన ఆరోగ్యాన్ని చేటు తెస్తుందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ ముఖ్య లక్ష్యం పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం తగ్గింపు, సుస్థిర జీవనంపై ప్రజలలో అవగాహన కల్పించడమన్నారు. గాలి, నీరు కాలుష్యం వాతావరణం మార్పులు (గ్లోబల్ వార్మింగ్), అడవుల నరికివేత, నీటి కొరత వంటి అనేక సమస్యలు జీవరాశి మనుగడకు ముప్పుగా పరిణమిస్తున్నాయని అన్నారు .ఈ దినోత్సవం పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తు చేస్తోందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక రోజు వేడుక కాదు, ఇది పర్యావరణం పట్ల మన బాధ్యతను నిరంతరం గుర్తు చేసే ఒక ముఖ్యమైన అవకాశమన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం మన గ్రహాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోందని, పర్యావరణ వ్యవస్థలు,శ్రేయస్సు వాతావరణానికి హాని కలిగిస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నదులు మూసుకుపోతాయని, సముద్రాన్ని కలుషితం చేస్తాయని, వన్యప్రాణులను ప్రమాదంలో పడేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి ప్రపంచంలోని అన్ని దేశాలు ఒకే మాటపై ఉండాలన్నారు. కాబట్టి ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు ప్లాస్టిక్ కాలుష్యాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి మనమందరం సమిష్టి బాధ్యత కలిగి ఉందామని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం, వాటిని సంరక్షించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగం రీసైక్లింగ్ చేయడం, నీటిని పొదుపుగా వాడటం, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, ప్రజా రవాణాను ఉపయోగించడం లేదా సైక్లింగ్ చేయడం, వ్యర్థాలను సరిగ్గా పారవేయడం, సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం తదితర వాటిని మనం అలవాటు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎస్సై జే రామకృష్ణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అదేవిధంగా మండలంలో గల పనసపుట్టు పంచాయతీ, కడుతుల గ్రామంలో పంచాయతీ సర్పంచ్ జనం నోయిన ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ టిఏ సుఖదేవ్, విఆర్పిలు భూపన్న, ఉమా, గ్రామస్తులు కలిసి మొక్కలు నాటారు. మండలంలో ఈ రోజు జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ నరసమ్మ, పోలీసు శాఖ, విఓ పి ఆర్ డి వి చిన్నన్న, ఫారెస్ట్ శాఖ అధికారులు, ఏపిఓ వై వెంకటరమణ, టిడిపి మండల అధ్యక్షురాలు కె సన్యాసమ్మ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కె జగన్నాయ్, టీడీపీ నేతలు కె బలరాం, ఉప అధ్యక్షులు ఎస్ బాబూజీ, పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, రెవిన్యూ, ఫారెస్ట్, ఎంపీడీఓ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాల కార్మిక రహిత విశాఖ

● బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 5** :బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత జిల్లా రెవిన్యూ అధికారి భవాని శంకర్ అన్నారు గురువారం ఆయన నిర్వహించిన డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ బాల కార్మిక రహిత విశాఖ కొరకు అన్ని డిపార్ట్మెంట్స్ కలిసి పనిచేయాలని అన్నారు బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ చట్టం 1986 సవరణ చట్టం 20 16 మేరకు సెక్షన్ 3 కింద ఏ వృత్తిలోనైనా 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలలను ప్రమా దకరమైన పనుల్లో పెట్టుకుని పని చేయించిన చట్ట ప్రకారం నేరమన్నారు బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు బాలలకు ఎదురయ్యే వివిధ సమస్యలు బడి బయట పిల్లలు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమంలో బాల కార్మికులు కలిగిన ప్రదే శాలను నూతనంగా గుర్తించి వాటిని కూడా పరివేక్షించి బాల కార్మికులు రెస్క్యూ చేసి వారిని రిహాబిలెట్ చేయవలసిన అవసరం ఉందని అన్నారు అంతేకాకుండా బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు యాక్సిస్ టు జస్టిస్ యూపీహెూల్డ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ జి డేవిడ్ రాజు మాట్లాడు తూ స్కూలు మానేసిన పిల్లలే బాల కార్మికు లుగా పనిచేస్తున్నారని వారిని తిరిగి బడిలో జాయిన్ చేసి చదువుకునే విధంగా తోడ్పాటు ను అందిస్తామని అన్నారు .
ఈ సమీక్ష సమావేశానికి డిప్యూటీ కమిషనర్ లేబర్ శ్రీమతి సునీత మహిళా సిసు సంక్షేమ శాఖ నోడల్ ఆఫీసర్ శారదా దేవి డిసిపిఓ మమత డాక్టర్ ప్రిన్సి ఎస్సై మహిళా పోలీస్ ఎన్జీవోవివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

## 13 వ వార్డులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్-5:**వతేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జీవీఎంసీ 13వ వార్డులో అన్న కాంటీన్ దగ్గర గల వార్డు కార్యాలయం వద్ద ప్లాస్టిక్ వాడుక నివారణకు అవగాహన సమావేశం అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రజలు గుడ్డ సంచులను వాడాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్ బదులుగా స్టీల్ రాగి వాటర్ బాటిల్ లను వాడుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడటం వలన ఎన్నో జీవ రాశులు అంతరించిపోతున్నాయని, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు సచివాలయ సిబ్బంది ఆర్పీలు వార్డు టిడిపి అధ్యక్షులు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత....

● తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ....



**నాతవరం పెన్ పవర్ (జూన్ 05):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్,టిడిపి సీనియర్ నాయకులు కరక సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నాతవరం చెరువు దగ్గర మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విధిగా ప్రతి ఒక్కరు మొక్కల నాటి వాటిని సంరక్షించాలని,మొక్కలే జీవకోటికి ప్రాణదారమని ఆయన అన్నారు.ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు,నేతల విజయ్ కుమార్, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు, మండలం వైస్ ప్రెసిడెంట్ జీవి రెడ్డి రాజబాబు, రాష్ట్ర పామ్ ఆయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు,మాజీ కోపరేటివ్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ,గ్రామ టిడపి పార్టీ మాజీ అధ్యక్షులు శెట్టి నానాజీ,మన్యపుఉరట్ల టిడిపి సీనియర్ నాయకులు వనిమిన సూర్యరావు,ఏపీవో దాసరి కొండజి ,టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాదు,గ్రామ సెక్రెటరీ శేషు, చింతకాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి.నగర్ డివిజన్‌లో మొక్కల నాటింపు కార్యక్రమం

● వన మహోత్సవం 2025-26 లో భాగంగా 75,000 మొక్కల నాటింపు
● పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 5:**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం 2025%-%26 కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్.వి.నగర్ డివిజన్‌లో మొక్కల నాటింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి మొక్కలు నాటే లక్ష్యంతో ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రారంభమైంది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ డాక్టర్.టీ. జ్యోతి (ఐఎఫ్ఎస్) అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్.వి.నగర్ డివిజినల్ మేనేజర్ డాక్టర్ ఎ. త్రిమూర్తులురెడ్డి, చింతపల్లి డివిజన్ డివిజినల్ మేనేజర్ పి.రత్నదీప,ఎంపీటీసీ కె. రాజులమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు ఎం.రమేష్, మాజీ జెడ్పిటిసి నలిని, మాజీ సర్పంచ్ రామకృష్ణ, మాజీ పిఎస్సీఎస్ చైర్మన్ అరుణ్ కుమార్, వైసిపి నాయకులు అరికట్ట అంజి తదితరులు పాల్గొన్నారు.డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 75,000 మొక్కలు నాటినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, కార్మికులు, విద్యార్థులు,ఏపీ ఎఫ్ డి సి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేపించబడింది.డాక్టర్ జ్యోతి మాట్లాడుతూమొక్కలు నాటి వాటిని సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, శుభ్రత పాటించడం పర్యావరణ పరిరక్షణకు ఎంతో అవసరం.ఇది మన బాధ్యత మాత్రమే కాదు %-% భవిష్యత్తు తరాల భద్రతకు బదులు కూడా" అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన పెరిగింది. పచ్చదనం పట్ల ప్రతిజ్ఞతో ముందుకెళ్లేందుకు ఇది మంచి అడుగు అయినట్లు నిర్వాహకులు తెలిపారు.

## గూడెం అద్దెర వీధి, కొత్తూరు ఎంపీపీ పాఠశాల వద్ద మొక్కలు నాటే కార్యక్రమం







**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గూడెం అద్దెర వీధి, కొత్తూరు ఎంపీపీ పాఠశాల వద్ద ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచ్ సుభద్ర, స్థానిక ఎంపీటీసీ నాగమణి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని పర్యావరణ పరిరక్షణను పాటించాలని, మొక్కలు నాటడం వలన ప్రకృతి వైపరీత్యాలనుండి కాపాడుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి పాపారావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ సూరిబాబు,డిఆర్ఓ కృష్ణారావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వీరభద్రం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస కుమార్, కో ఆప్షన్ సభ్యులు దావూద్, బిజెపి మండల అధ్యక్షులు శేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బి చిరంజీవి, టిడిపి నాయకులు ముక్కలి మహేష్, ముక్కలి కళ్యాణి సచివాలయం సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి మనకు ప్రసాదించిన వనరులు






● పర్యావరణ పరిరక్షణే మనుగడకు పునాది.
● అటవీశాఖ చింతపల్లి డివిజన్ అధికారి నర్సింగరావు.

**చింతపల్లిపెన్ పవర్ జూన్ 5:** చింతపల్లి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల-1 ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం అటవీ శాఖ చింతపల్లి డివిజన్ అధికారి వై వి నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ప్రకృతి పరిరక్షణను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దార్ టి రామకృష్ణ, చింతపల్లి ఎస్ఐ ఎం. వెంకటరమణ లతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై సందేశాత్మకంగా ప్రసంగించారు. ప్రకృతి మనకు ప్రసాదించిన వనరులు పరిమితమైనవే. వాటిని జాగ్రత్తగా వాడుకుంటూ, మనుగడ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని వారు అన్నారు. పచ్చదనాన్ని విస్తరించేందుకు మొక్కలే ప్రధాన ఆధారమని, ఇవి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైనవాతావరణాన్ని అందిస్తాయని వారు పేర్కొన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన వివిధ రకాల మొక్కలను ఉపాధ్యాయులు, అధికారులు కలిసి నాటి పర్యావరణ పరిరక్షణలోభాగస్వామ్యమయ్యారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే అలవాటును అభివృద్ధి చేసుకోవాలని, తద్వారా భూమికి కొత్త జీవం పోసే అవకాశం ఉంటుందని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య, అటవీ శాఖ చింతపల్లి రేంజ్ అధికారి బి అప్పారావు, అట విశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి దేవరాజు వెంకటరాజు, మండల విద్యాశాఖ అధికారి పనసల వీర వెంకట వరప్రసాద్, గెమ్మెలి బోడం నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్, డిప్యూటీ తహశీల్దార్ గిడ్డి రాజ్ కుమార్, అటవీ శాఖ బీట్ ఆఫీసర్స్ మండి భూషణం, పుష్ప, బేస్ క్యాంపు సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం డిగ్రీ కాలేజీలో మొక్కలు నాటే కార్యక్రమం





**కొయ్యూరు,పెన్ పవర్, జూన్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పంచాయితీ మర్రిపాలెం డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చింతపల్లి రేంజ్ డౌనూరులో సెక్షన్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీటీసీ బి.అప్పారావు,సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, వార్డు సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని అడవులను పరిరక్షించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డౌనూరు సెక్షన్ ఫారెస్ట్ ఆఫీసర్ జి.అనిల్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పి.వరహాల బాబు, వంతల వినోద్ కుమార్, ఏబిఓ లు జ్యోతి,ఎం సుమిత్రమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

ముంచంగిపుట్టు కాఫీ ఎఈఓ కే శ్రీరాములు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 05.**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ, చోటముఖిపుట్టు గ్రామంలో కాఫీ డిపార్ట్మెంట్ కె శ్రీరాములు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు వన దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టమన్నారు. పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు అందరూ సమిష్టి బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణాన్నికి, మానవజాతికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. మండలంలో దారెల పంచాయితీలో పేటమాలిపుట్ గ్రామంలో, కిలగడ పంచాయతీలో చెరుపాకలు, బంగారుమెట పంచాయితీలో మెట్ట బాదిపుట్, కరిముఖిపుట్ పంచాయితీలో మెరకచింత, కించాయిపుట్ పంచాయతీలో వరకుగుమ్మి, పెద్దగూడ పంచాయతీలో పనస, బాకుబేడ గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టమన్నారు. గురువారం జరిగిన వన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా కాఫీ ఏడి పాల్గొన్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రాయి సర్పంచ్ నరసింగరావు, సుజనకోట ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వివిధ పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, కాఫీ డిపార్ట్మెంట్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నయ్య కోనేరు గట్టు పైన కొబ్బరి మొక్కలు నాటువేత



**పద్మనాభం.పెన్ పవర్, జూన్ 5** :ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పరిష్కరించు కొని మండల కేంద్రమైన పద్మనాభం పంచాయ తీ పరిధిలో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి తపోవచ్చ కన్నయ్య కోనేరు గట్టు పైన మండల పరిషత్ అధ్యక్షులు కే రాంబాబు ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కలను గురువారం వేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం విజయ్ కమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధి కోసం చంద్రబాబు కొత్త స్కెచ్



**హైదరాబాద్ పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్?లో పర్యాటక రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీ కింద గుర్తించిన ప్రభుత్వం.. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తోంది. అలా హోమ్‌స్టే వంటి విధానాల ద్వారా పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించి.. మరింత మంది సందర్శకులను ఆకర్షించాలని ప్రయత్నిస్తోంది. మనదేశంలో గుజరాత్, తమిళనాడు తర్వాత అత్యంత పొడవైన తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ నేపథ్యంలో తీర ప్రాంతాన్ని, అలాగే రాష్ట్రంలోని చారిత్రక ప్రదేశాలు, సాంస్కృతిక కట్టడాలను మరింత అభివృద్ధి చేసి మరింతమంది పర్యాటకులను ఆకర్షించే ఆలోచనలో ప్రభుత్వం ఇంది.మరోవైపు ఏపీలో టూరిజం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మరో కొత్త ఆలోచన చేసినట్లు సమాచారం. మంగళవారం అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై చర్చించినట్లు తెలిసింది. ఏజెన్సీ ప్రాంతాలలో హెలిపోర్టులు ఏర్పాటు చేసి.. గిరిజన ప్రాంతాల్లోనూ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనను చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. విశాఖపట్నం, పాడేరు, అరకు, లంబసింగి వంటి ఏజెన్సీ ప్రాంతాలను పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో అలాంటి ప్రాంతాల్లో హెలిపోర్టులు ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకులను మరింతగా ఆకర్షించవచ్చనేది ప్రభుత్వం ఆలోచన.హెలిపోర్టు.. అంటే హెలికాప్టర్లు దిగడానికి అనువుగా ఓ ప్రదేశాన్ని తయారు చేయటం.. ఒకటి కంటే ఎక్కువ హెలిప్యాడ్లను ఒకేచోట ఏర్పాటు చేస్తే దాన్నే హెలిపోర్ట్ అని పిలుస్తుంటారు. హెలికాప్టర్ల టేకాఫ్, ల్యాండింగ్, పార్కింగ్ కోసం హెలిపోర్టులు ఏర్పాటు చేస్తారు. అయితే హెలిపోర్టుల ఏర్పాటులో ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రమాణాలు పాటించడం తప్పనిసరి. హెలిపోర్టుల వద్ద ఇంధనం, హ్యాంగర్స్ వంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. హెలిపోర్టులను ప్యాసింజర్ల ప్రయాణానికి అలాగే అత్యవసర సేవల కోసం సాధారణంగా ఏర్పాటు చేస్తూ ఉంటారు.ఈ నేపథ్యంలో ఇలాంటి హెలిపోర్టుల ద్వారా సందర్శకులు ఏజెన్సీ ప్రాంతాలను సులువుగా చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని అధికారులు ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే సీఎం చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాలలో హెలిపోర్టుల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

# నెక్స్ట్ ఎవరు...



**హైదరాబాద్ పెన్ పవర్:**
పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు, మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కొందరు ముందస్తు బెయిల్ పొందారు. ముందస్తు బెయిల్ దక్కని వారు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. జరుగుతున్న పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు జూన్ భయం పట్టుకుందా? ఈ నెలలో కీలక అరెస్టులు ఉంటాయని తెలుస్తోందా? పక్కా ఆధారాల సేకరణలో కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందా? కీలక నేతల అరెస్టులు ఉంటాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వల్లభనేని వంశీ మోహన్, కాకాని గోవర్ధన్ రెడ్డి, నందిగాం సురేష్ వంటి నేతలు జైల్లోనే గడుపుతున్నారు. ఇప్పట్లో వారికి బెయిల్ వచ్చే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు జూన్ నెలలో మద్యం కుంభకోణానికి సంబంధించి కీలక అరెస్టులు ఉంటాయని ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు, మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కొందరు ముందస్తు బెయిల్ పొందారు. ముందస్తు బెయిల్ దక్కని వారు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. జరుగుతున్న పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.ముఖ్యంగా మద్యం కుంభకోణం ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే ఈ కుంభకోణంలో సూత్రధారిగా పరిగణిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు అరెస్టయ్యారు. అటు తరువాత వైసిపి హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ కూడా అరెస్టు కాబడ్డారు. ఇంకోవైపు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి అరెస్టు కాకుండా తాత్కాలికంగా ఉపశమనం పొందారు. అయితే జూన్లో మద్యం కుంభకోణానికి ఎండ్ కార్డు పడుతుందని.. కీలక నేతతో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ కావడం ఖాయమని ప్రచారం జరుగుతోంది.అయితే నెల్లూరు జిల్లాలమైనింగ్ అక్రమాలకు సంబంధించి కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టయ్యారు. అయితే ఆయన చాలా రోజులపాటు అజ్ఞాతంలో ఉండేవారు. న్యాయస్థానాల్లో ముందస్తు బెయిల్ దక్కకపోవడంతో ఆయన ఇతర రాష్ట్రాల్లో గడిపే వారన్న ప్రచారం ఉంది. ఈ తరుణంలో కేరళలో ఉన్న గోవర్ధన్ రెడ్డిని ఏపీ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇంకోవైపు మాజీ మంత్రి కొడాలి నాని కి లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. విదేశాలకు పారిపోకుండా అన్ని ఎయిర్పోర్టులకు, పోర్టులకు కేంద్ర హోం శాఖ లుక్ అవుట్ నోటీసులు జారీచేసింది. ఆయన అరెస్టు ఖాయమని ప్రచారం జరుగుతోంది. పల్నాడు జిల్లాలో జంట హత్యలకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి సోదరుల హస్తం ఉందని పోలీసులు అనుమానిస్తూ కేసు నమోదు చేశారు. వారి అరెస్టు ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. మరోవైపు బియ్యం మాఫియాకు సంబంధించిన కేసులో మాజీమంత్రి పేర్ని నాని చుట్టూ కూడా పుచ్చు బిగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ అరెస్టులు, కేసుల నమోదు విషయంలో కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. కేసుల్లో నిందితులకు న్యాయస్థానాలను ఆశ్రయించే విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో వారి అరాచకాలను ఆధారాలతో సహా న్యాయస్థానాలు ముందు ఉంచాలని కూడా కసరత్తు చేస్తోంది. తద్వారా వారు నిజంగా తప్పు చేశారని.. తాము ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు దిగలేదని చెప్పే ప్రయత్నం చేస్తోంది. మొత్తానికైతే వైసీపీ నేతలకు జూన్ గండం అయితే మాత్రం ఉందని తెలుస్తోంది. మరి ఎంతమంది అరెస్ట్ అవుతారో చూడాలి.

# తొక్కిసలాటల్లో 189 మంది మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**
దేశంలో గత ఏడాది కాలంలో పలు తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ విషాధ ఘటనల్లో ఇప్పటివరకు 182 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొన్ని వందల మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే తాజాగా చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో ఇప్పటిదాకా 11 మంది మృతి చెందారు. గతేడాది ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా సందర్భంగా న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన దగ్గరి నుంచి తాజా ఘటన వరకు ఏమేం ఘటనలు జరిగాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.
ఐపీఎల్ విజేతగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలవాలని దేశవ్యాప్తంగా 18 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కోట్లాది మంది ఫ్యాన్స్ ఆశలు నెరవేరుస్తూ.. మంగళవారం ఆర్సీబీ పంజాబ్‌పై జయభేరి మోగించి.. కప్‌ను ముద్దాడింది. ఈ నేపథ్యంలోనే ఆర్సీబీ జట్టుకు బెంగళూరులో ఘన సన్మానం చేశారు. అయితే ఆర్సీబీ విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ ఘటనలో ఏకంగా 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 33 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే దేశంలో గత ఏడాది కాలంగా జరిగిన 6 తొక్కిసలాట ఘటనల్లో 182 మంది మృతి చెందారు. మరికొన్ని వందల మంది గాయాల పాలయ్యారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో 18 మంది, మహా కుంభమేళాలో 30 మంది, గోవా ఆలయంలో ఆరుగురు, తిరుపతిలో ఆరుగురు, హైదరాబాద్ సంధ్యా థియేటర్ వద్ద ఒకరు, హత్రాస్ సత్సంగ్ 121 మంది ప్రాణాలు కోల్పోయారు.

### న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట

ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీన దేశ రాజధానిలోని న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో 11 మంది మహిళలు, ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఈ ఏడాది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళాకు వెళ్లేందుకు రైళ్ల కోసం వేచి ఉన్న ప్రయాణికులు.. ఒక్కసారిగా గందరగోళానికి గురై పరుగులు తీయడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. స్టేషన్‌లోని 14, 15 ప్లాట్‌ఫారాలను కలిపే ఫుట్‌ఓవర్ బ్రిడ్జిపై కొంతమంది ప్రయాణికులు జారిపడటంతో ఈ విషాదం జరిగింది. రైలు బయలుదేరడంలో ఆలస్యం, ప్రతి గంటకు 1500 జనరల్ టికెట్ల విక్రయించడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా రైలు ప్లాట్‌ఫారాలు మారినట్లు తప్పుడు ప్రకటనలు రావడం ప్రయాణికుల్లో గందరగోళం సృష్టించడంతో.. అది ఈ తొక్కిసలాటకు దారితీసినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

### ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా తొక్కిసలాట

144 ఏళ్లకోసారి జరిగే మహా కుంభమేళా సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో కనీసం 30 మంది మరణించగా.. 60 మంది గాయపడ్డారు. జనవరి 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా అమృత్ స్నానం చేసేందుకు కోట్లాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది.

### గోవా ఆలయంలో తొక్కిసలాట

ఉత్తర గోవాలోని షిర్‌గావ్‌లో జరిగిన వార్షిక లైరై దేవి జాతర (ఊరేగింపు)లో తొక్కిసలాట జరగడంతో కనీసం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.
మరో 50 మందికి పైగా గాయపడ్డారు. రాజధాని పనాజి నుంచి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ దేవి లైరై ఆలయం వద్ద ఈ వార్షిక ఉత్సవం నిర్వహించగా.. దాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అధిక రద్దీ, సరిపడా భద్రతా బలగాలు లేకపోవడం గందరగోళానికి దారితీసి తొక్కిసలాటకు కారణమైందని వార్తలు వెలువడ్డాయి.

### తిరుపతి తొక్కిసలాట

ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల టోకెన్ల పంపిణీ సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు ప్రాణాలు విడిచారు. ఈ ఏడాది జనవరి 8వ తేదీన తిరుపతిలోని విష్ణు నివాసం వద్ద వైకుంఠ ద్వార సర్వదర్శనం, భక్తుల కోసం ప్రత్యేక దర్శనం, టోకెన్ల పంపిణీ సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. 10 రోజుల పండుగ కోసం దర్శనం టోకెన్లను జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుంచి పంపిణీ చేయాల్సి ఉండగా.. అర్ధరాత్రి నుంచే కౌంటర్ల వద్ద వేలాది మంది భక్తులు చేరుకున్నారు. దీంతో టికెట్ కౌంటర్ల వద్ద తీవ్ర గందరగోళం చెలరేగడంతో తొక్కిసలాట చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. క్యూ లైన్లలో ఉన్న ఒక మహిళకు ఆరోగ్యం బాగోలేదని సహాయం చేయడానికి గేటు తెరవగా.. భక్తుల గుంపు మొత్తం ఒకేసారి ముందుకు దూసుకురావడంతో గందరగోళం చెలరేగినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

### సంధ్యా థియేటర్ తొక్కిసలాట

గతేడాది డిసెంబర్ 4వ తేదీన హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఉన్న సంధ్యా థియేటర్‌లో పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. హీరో అల్లు అర్జున్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు థియేటర్ వద్ద గుమిగూడటంతో మెయిన్ గేటు విరికిగిపోయింది. ప్రేక్షకులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో 35 ఏళ్ల మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె 9 ఏళ్ల కొడుకు తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం అతడ్ని సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా.. ఇటీవలె డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు.

### హత్రాస్ సత్సంగ్ తొక్కిసలాట

గతేడాది జూలైలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌లో ఉన్న భోలే బాబా అని పిలువబడే నారాయణ్ సాకర్ హరి సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాట పైన చెప్పిన అన్ని ఘటనల కంటే చాలా పెద్దది. ఈ సత్సంగ్‌లో
భారీగా భక్తులు గుమిగూడినపుడు తీవ్ర గందరగోళం చెలరేగింది. దీంతో తొక్కిసలాట జరగ్గా.. అక్కడ 121 మంది మరణించారు. సత్సంగ్ నిర్వాహకులు 80 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేయగా.. అంచనాలకు మించి ఏకంగా 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు.

### సింహాచలంతొక్కిసలాట

విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి జరిగింది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతిచెందగా, ఒకరు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. తెల్లవారుజామున సింహాచలంలో 3:30 గంటలకు ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షం కురిసింది

# టీటీడీ నూతన సివిఎస్వోగా మురళీకృష్ణ

**హైదరాబాద్ పెన్ పవర్:** టీటీడీ నూతన సివిఎస్వో గా ఐపీఎస్ అధికారి కెవి మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. శ్రీవారిని దర్శించుకొని...రంగనాయకుల మండపంలో సివిఎస్వో గా అధికారిక బాధ్యతలు చేపట్టారు. మురళీకృష్ణ గతంలో తిరుమల, తిరుపతిలో పలు హోదాల్లో మురళీకృష్ణ కు పని చేసిన అనుభవం వుంది

# సంతోష్ నగర్ కార్పోరేటర్ మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** పాతబస్తీ సంతోష్ నగర్ కార్పొరేటర్ ముజఫర్ హుస్సేన్ గుండెపోటు తో మృతి చెందారు. కాంచన్ బాగ్ ఒవైసీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందారు. సంతోష్ నగర్ కార్పొరేటర్ ముజఫర్ మృతి ని ఒవైసీ ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు.

# నేలకొండపల్లిలో మంత్రి పొంగులేటి పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళలా చూస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.ఎన్ని కష్టాలు ఉన్నా అభివృద్ధి కుంటుపడకుండా సంక్షేమాన్ని అందిస్తామని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజలకు అందిస్తున్నామని ఆయన చెప్పారు.రాష్ట్రంలో రైతులు పండించిన సన్న వడ్లకు మద్ధతు ధర తోపాటు ఐదువందల బోనస్ ఇచ్చామని ఆయన తెలిపారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.కారు కూతలు కూసే నాయకులకు రానున్న రోజుల్లో కర్రు కాల్చి వాతలు పెట్టక తప్పదని ఆయన అన్నారు.

# జూలై 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. పార్లమెంటు వర్షాకాల సమావేశాల షెడ్యూల్ విడుదల చేసింది. జులై 21వ తేదీ నుంచి ఆగస్ట్ 12వ తేదీ వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఒకవైపు.. ఆపరేషన్ సిందూర్ గురించి చర్చకు పట్టుబడుతున్న ప్రతిపక్షాలు.. పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో కేంద్రం నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. అయితే నిబంధనల ప్రకారం పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే అన్ని అంశాలపై చర్చించవచ్చని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు సంబంధించి.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ తేదీలను సిఫార్సు చేసినట్లు కిరణ్ రిజిజు వెల్లడించారు.ఈ క్రమంలోనే పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని.. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఆపరేషన్ సిందూర్ గురించి పూర్తి సమాచారం ప్రజలకు వెల్లడించాలని.. ఆపరేషన్ సిందూర్ గురించి పార్లమెంటులో చర్చించాలని పట్టుబడుతున్న ప్రతిపక్ష పార్టీలు.. ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసిన విషయం కూడా తెలిసిందే.ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై స్పందించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు.. తాము నిబంధనల ప్రకారం వర్షాకాల సమావేశాల్లోనే అన్ని అంశాలపై చర్చించవచ్చని వెల్లడించారు. దీంతో ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్ అయిన ఆపరేషన్ సిందూర్‌ను పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే చర్చించే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ తొలి ప్రాధాన్యతా అంశంగా మారనుంది. అయితే ఆపరేషన్ సిందూర్ గురించి పార్లమెంటు ఉభయ సభల్లో చర్చిస్తే.. సభలు ఎంతవరకు సజావుగా సాగుతాయి అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందిఆపరేషన్ సిందూర్ జరిగినప్పటి నుంచి.. దానిపై చర్చించేందుకు స్పెషల్ పార్లమెంట్ సెషన్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సహా దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ కేంద్రంలోని మోదీ సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం అందుకు ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలోనే పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు సంబంధించిన షెడ్యూల్ రావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే నరేంద్ర మోదీ సర్కార్‌ను నిలదీయాలని విపక్షాలు భావిస్తున్నాయి. మరోవైపు.. గత కొన్ని రోజులుగా ఆపరేషన్ సిందూర్ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే.

## నేను విన్నాను... నేను ఉన్నాను అంటున్న కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** కేటీఆర్, జగన్ మోహన్ రెడ్డి ప్రసిద్ధ డైలాగ్ "నేను విన్నాను... నేను ఉన్నాను"ను ఒక ఇంటర్వ్యూ లేదా బహిరంగ సమావేశంలో ఉటంకించారని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఈ డైలాగ్ జగన్ 2019 ఎన్నికల సమయంలో తన పాదయాత్రలో విస్తృతంగా ఉపయోగించిన "నేను విన్నాను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) కొన్ని రోజులుగా సహనం కోల్పోతున్నారు. ఓటమి తర్వాత కేటీఆర్ వైఖరిలో చాలా మార్పులు వచ్చాయి. అప్పటి వరకు డీసెంట్ నేత అనుకున్న అందరూ ఆయన నోటివెంట వస్తున్న మాటలు చూసి షాక్ అవుతున్నారు. తాజాగా ఆయన తన మిత్రులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డైలాగులను ఉటంకిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇవి రాజకీయ వర్గాల్లో సంచలనం రేకెత్తించాయి. సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ డైనమిక్స్‌పై కొత్త చర్చకు దారితీసింది.కేటీఆర్, జగన్ మోహన్ రెడ్డి ప్రసిద్ధ డైలాగ్ "నేను విన్నాను%ూ% నేను ఉన్నాను"ను ఒక ఇంటర్వ్యూ లేదా బహిరంగ సమావేశంలో ఉటంకించారని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఈ డైలాగ్ జగన్ 2019 ఎన్నికల సమయంలో తన పాదయాత్రలో విస్తృతంగా ఉపయోగించిన "నేను విన్నాను%ూ% నేను ఉన్నాను" అనే నినాదం నుంచి పుట్టింది, ఇది మొదట వైఎస్ రాజశేఖర రెడ్డి బయోపిక్ "యాత్ర" సినిమాలో ప్రముఖంగా వినిపించింది.2023లో ఒక యూట్యూబర్ సందీప్‌తో జరిగిన ఇంటర్వ్యూలో కేటీఆర్, జగన్‌తో తన వ్యక్తిగత స్నేహాన్ని ప్రస్తావిస్తూ, వారిద్దరూ దావోస్ పర్యటనలో రెండు గంటల పాటు కలిసి డిన్నర్ చేశామని చెప్పారు. ఈ సందర్భంలో జగన్‌ను "పెద్దన్న లాంటి వాడు" అని సంబోధించారు. ఈ స్నేహం, రాజకీయ సందర్భంలో జగన్ డైలాగులను కేటీఆర్ ఉపయోగించడానికి ఒక నేపథ్యంగా కనిపిస్తుంది. 2025 మార్చి 23న ఒక ఎక్స్ పోస్ట్‌లో, కేటీఆర్ జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారులను ఉత్తేజపరిచిందని, ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని పేర్కొన్నారు.కేటీఆర్ జగన్ డైలాగులను ఉపయోగించడం వెనుక రాజకీయ వ్యూహం కనిపిస్తుంది. 2023 తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి, 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ఓటమి తర్వాత, కేటీఆర్, జగన్ ఇద్దరూ తమ పార్టీలను పునర్నిర్మించే ప్రయత్నంలో ఉన్నారు. కేటీఆర్, జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా, వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారుల మనోభావాలను ఆకర్షించే ప్రయత్నం చేసి ఉండవచ్చు, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సమానమైన రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో. జగన్ యొక్క "నేను విన్నాను%ూ% నేను ఉన్నాను" డైలాగ్ ప్రజల సమస్యలను ఆలకించడం, వారికి అండగా ఉండటం అనే సందేశాన్ని సూచిస్తుంది. కేటీఆర్ ఈ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా తెలంగాణలో ప్రజలతో తన సాన్నిహిత్యాన్ని, వారి సమస్యల పట్ల తన నిబద్ధతను చాటి ఉండవచ్చు. అలాగే, ఈ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా జగన్‌తో తన స్నేహాన్ని, రాజకీయ సహకారాన్ని హైలైట్ చేసే ప్రయత్నం కూడా కనిపిస్తుంది.కేటీఆర్ జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ఒక ఎక్స్ పోస్ట్‌లో, "జగన్ అన్న డైలాగ్ కేటీఆర్ గారు చెప్తే ఫైర్" అని పేర్కొన్న యూజర్, ఈ వ్యాఖ్యలు వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారులను ఉత్తేజపరిచాయని తెలిపారు. ఈ డైలాగ్ వైరల్ కావడంతో, రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో కేటీఆర్ వ్యూహాత్మకంగా జగన్ ఇమేజ్‌ను ఉపయోగించుకున్నారనే చర్చ మొదలైంది.అయితే, ఈ వ్యాఖ్యలు కొంత వివాదాన్ని కూడా రేకెత్తించాయి. 2024లో ఒక నివేదిక ప్రకారం, కేటీఆర్, జగన్ ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా రాజకీయ ప్రచారం చేయడంలో ఓడిపోయారని, వారి సోషల్ మీడియా వ్యూహాలు ఓట్లుగా మారలేదని విశ్లేషకులు పేర్కొన్నారు.

## ఊపు ఎక్కడా....

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చి ఏడాది గడుస్తుంది. అయితే ఈ ఏడాదిలో వైసీపీ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి లభించలేదు. 175 నియోజకవర్గాలకు గాను కేవలం పదకొండు స్థానాలు మాత్రమే వైసీపీకి వచ్చాయి. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటయిన శాసనసభ సమావేశాలకు కూడా వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. దీంతో ప్రజాసమస్యలను శాసనసభలో ప్రస్తావించేవారు లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తానని జగన్ పట్టుబట్టడం కూడా ప్రజల్లో ఒకరకమైన వ్యతిరేక భావన ఏర్పడింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వెళతామని అనడం సరికాదన్న కామెంట్స్ బాగానే వినిపిస్తున్నాయి,శాసనసభలో వైసీపీ వాయిస్ లేకుండా పోయింది. ఇది జగన్ పార్టీకి మైనస్ అని చెప్పాలి. అదేసమయంలో జగన్ ఏడాది నుంచి బెంగళూరు నుంచి విజయవాడ కు ట్రిప్పులు వేస్తున్నారు. నెలలో కొన్ని రోజులు మాత్రమే నేతలకు అందుబాటులో ఉంటున్నారు. స్థానిక సంస్థలను కూటమి ప్రభుత్వం కైవసం చేసుకోవడంతో ఆయన తరచూ లోకల్ లీడర్లతో భేటీ అవుతున్నారు. మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనన్న నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అయినా స్థానిక సంస్థలన్నీ కూటమి పరమయిపోయాయి. ఇక ఉగాది నుంచి జిల్లాల పర్యటనలు చేస్తానని ప్రకటించిన వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు తన పర్యటనను వాయిదావేసుకుంటూ వెళుతున్నారు. ఏడాది కూటమి ప్రభుత్వంలో తమ వారిపై నమోదవుతున్న కేసుల విషయంలోనే జగన్ కొంత పట్టించుకుంటున్నారు. ఏడాది నుంచి నియోజకవర్గాల ఇన్ ఛార్జులతో సమావేశం కాలేదు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. చివరకు తన సొంత జిల్లా కడపలోనూ నేతలతో ఆయన సమావేశమవ్వడం తక్కువేనని అంటున్నారు. ఈసారి అధికారంలోకి వస్తే కార్యకర్తలకు ప్రాధాన్యత నిస్తామని చెబుతున్న జగన్ మాత్రం నేతలకు సంబంధించి ఎటువంటి భరోసా ఇవ్వడం లేదు. గత ఎన్నికల్లో ఇష్టారీతిన నియోజకవర్గాలను మార్చేశారు. నేతలకు పట్టున్న నియోజకవర్గాల నుంచి బయటకు పంపారు. ఈ ప్రయోగం విఫలమయిందని తెలిసినా తిరిగి అక్కడ ఇన్ ఛార్జులను నియమించకపోవడంతో ఏడాదిగా ఆ యా ప్రాంతాల్లో క్యాడర్ అయోమయంగా ఉంది.మరొక వైపు అప్పుడప్పుడు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేస్తున్నప్పటికీ, మీడియా సమావేశాలు పెడుతున్నప్పటికీ జగన్ ఇంకా పూర్తి స్థాయిలో జనానికి అందుబాటులోకి రాలేదు. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికే అధికారంలో లేనప్పుడు కూడా పరిమితమయ్యారు. రైతుల సమస్యలపై కొంత వెళుతున్నప్పటికీ జగన్ 2019 ఎన్నికలకు ముందు చేసిన తరహాలో దీక్షలు, ధర్నాలు వంటివి చేయకపోవడం పార్టీ క్యాడర్ లో ఇంకా ఊపు తెప్పించలేకపోతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అది జనంలోకి బలంగా వెళ్లగలిగేలా మాత్రం ఆయన చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదన్నది మాత్రం యదార్థం.ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడంలో కనీసం యాభై శాతం కూడా సక్సెస్ కాలేకపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అంచనా.

## వేగంగా కొనసాగుతున్న నకిలీ నెయ్యి కేసు



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారి లడ్డులో వినియోగించే నెయ్యి లో కల్తీ జరిగిందినే కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కి పిఏ గా పని చేసిన అప్పన్నకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. బుధవారం నుంచి మూడు రోజులు పాటు తిరుపతి లోని సిట్ కార్యాలయంలో అప్పన్నను సీట్ అధికారులు ప్రశ్నించనున్నారు. నత్వరలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి, మాజీ ఈవో ధర్మారెడ్డికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. టీటీడీ మాజీ జేఈవో కి సహ ఇతర అధికారులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. 2024 సెప్టెంబర్‌లో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో జంతు కొవ్వు , చేప నూనెతో కూడిన కల్తీ నెయ్యి ఉపయోగించినట్లు ఆరోపించారు. దర్యాప్తు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. అయితే, సిట్ దర్యాప్తుపై పారదర్శకత లేని ఆరోపణలు రావడంతో, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేశారు. ఈ బృందంలో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం నుంచి ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు సభ్యులుగా ఉన్నారు.ఈ కేసులో ఇప్పటివరకు 15 మందిని నిందితులుగా పేర్కొనగా, వీరిలో 6 మందిని సిట్ అరెస్టు చేసింది. తమిళనాడులోని ఏఆర్ డెయిరీ, ఉత్తరాఖండ్‌లోని బోలేబాబా డెయిరీ, యు తిరుపతిలోని వైష్ణవి డెయిరీకి చెందిన వ్యక్తులు అరెస్టు అయ్యారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో తెర వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై సిట్ విచాణ జరుపుతోంది. కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించి టెండర్ నిబంధనలను మార్చిన సూత్రధారులపై సిట్ దృష్టి సారించింది. ఏఆర్ డెయిరీకి టెండర్ దక్కేలా వైఎస్ఆర్‌సిపి హయాంలో టీటీడీ పాలకవర్గంలోని కొంతమంది సభ్యులు, అధికారులు పనిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.లభించిన ఆధారాలతో %uణ% మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నకు సిట్ నోటీసులు జారీ చేసి, ప్రశ్నిస్తున్నారు. అప్పన్నతో పాటు మరో ఆరుగురు టీటీడీ ఉద్యోగులను కూడా ప్రశ్నిస్తున్నారు. ప్రాథమికంగా లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారని గుర్తించారు. ఈ క్రమంలో అక్రమాలు ఎవరు చేశారు.... అవినీతి ఎలా జరిగింది.. కల్తీ నెయ్యిలో ఏమేమి కల్తీ అయ్యాయన్నది వెల్లడి కావాల్సి ఉంది. ఇవన్నీ వెల్లడి అయితే .. దర్యాప్తు నివేదికను సీబీఐ సుప్రీంకోర్టుకు సమర్పించే అవకాశం ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో హర్యానా గ్యాంగ్ కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్:** చిత్తూరు జిల్లా కుప్పంలో హర్యానాకు చెందిన దొంగల ముఠా రెచ్చిపోయింది. కుప్పం మీదుగా సరిహద్దు దాటుతుండగా.. మంగళవారం అర్ధరాత్రి పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కారులో వెళ్తున్న దొంగలు పోలీసులను తొక్కించబోయారు. పోలీసులు కాల్పులు జరిపి వారిని ఆపడానికి ప్రయత్నించారు. అనంతరం దొంగలు కారును వదిలి పారిపోగా.. పోలీసులు వారి కోసం గాలిస్తున్నారు. కుప్పం డీఎస్పీ రూరల్ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు కృష్ణగిరి – పలమనేరు నేషనల్ హైవేపై తనిఖీలు చేపట్టారు. తంబిగానిపల్లె చెక్‌పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా.. రాత్రి 10.30 గంటలకు ఒక కర్ణాటక రిజిస్ట్రేషన్‌తో ఉన్న స్కార్పియో కారును ఆపారు.ఆ కారులో తనిఖీలు చేసేందుకు ఇద్దరు కానిస్టేబుళ్లు వెళ్లగా.. వెంటనే దొంగలు కారును వెనక్కి పోనిచ్చి వారిపైకి ఎక్కించే ప్రయత్నం చేశారు. కానిస్టేబుళ్లు అప్రమత్తమై వెంటనే పక్కకు తప్పుకోవడంతో ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన సీఐ మల్లేష్ యాదవ్ కాల్పులు జరిపారు. తన సర్వీసు రివాల్వర్‌తో కారు డ్రైవర్ కాలుకు తగిలేలా కాల్చారు. కాల్పులు జరిపిన తర్వాత దొంగలు కారుతో సహా అక్కడి నుంచి పారిపోయారు. పోలీసులు వెంటనే టీమ్‌లుగా ఏర్పడి వారి కోసం గాలించారు. కారు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు దాటకపోవడంతో కుప్పం పరిసర ప్రాంతాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. నిందితులు పరమసముద్రం చెరువు దగ్గర కారును వదిలి పారిపోయారన్నారు పోలీసులు.హత్యాయత్నం కింద దొంగలపై కేసు నమోదు చేశామన్నారు డీఎస్పీ పార్థసారథి. సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామని.. ఈ క్రమంలోనే డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించామన్నారు. ఒకవేళ ఎక్కడైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న వివరాలను బట్టి కారులో ఐదుగురు ఉన్నారన్నారు. దొంగలు హర్యానాకు చెందిన ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. వీరు గతంలో చాలా రాష్ట్రాల్లో దొంగతనాలు చేశారంటున్నారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో డ్రైవర్‌కు గాయాలయ్యాయంటున్నారు. నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మంత్రులకు సుతి మెత్తని క్లాస్

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రులు మాట్లాడే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల మధ్య సమన్వయం కొరవడితే నవ్వుల పాలవుతామని, ఒకే అంశంపై మాట్లాడేటప్పుడు అందరూ ఒకే విధంగా మాట్లాడితే ప్రజల్లోకి సరైన పద్ధతిలో వెళుతుందని చంద్రబాబు అన్నారు. అంతే తప్ప ఎవరికి వారు ఒకే అంశంపై వేర్వేరు విధంగా మాట్లాడితే ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకత పెంచుకునే అవకాశముందని చెప్పారు. అందుకే మాట్లాడే ముందు మంత్రులు సబ్జెక్ట్ పై అవగాహనకు వచ్చి మాట్లాడాలని, సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా మంత్రులందరూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారుకొందరు మంత్రుల పనితీరును... అయితే మంత్రులు ఇంకా పనితీరును మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని, కేవలం శాఖపరమైన విషయాలు మాత్రమే కాకుండా పార్టీ సంబంధిత విషయాలను గ్రౌండ్ లెవెల్లో ఏం జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుని తమకు కేటాయించిన జిల్లాల్లో పరిస్థితులను తమకు తెలియజేయాలని కోరారు. అలాగే కార్యకర్తలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని కూడా చంద్రబాబుఅన్నారు. ఈ ఏడాదిలో అనేక మంది కొత్తగా మంత్రి పదవులు చేపట్టారని, వచ్చేఏడాదికి పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని చంద్రబాబు సూచించారు. చాలా మంది మంత్రుల పనితీరు బాగుందని, అయితే కొందరు మాత్రం కొంత తమ వ్యవహారశైలితో పాటు పనితీరులో కూడా మార్పులు చేసుకోవాలని ఆయన అన్నారు... ప్రత్యర్థి పార్టీ నేతల అరెస్ట్ ల గురించి ఆలోచించవద్దని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసి ఉంటే ఖచ్చితంగా అరెస్ట్ అవుతారని చంద్రబాబు తెలిపారు అది జగన్ అయినా మరొకరయినా ఒకటే న్యాయం ఉంటుందని అన్నారు. నిత్యం ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సోషల్ మీడియాలో పాటు పత్రికల్లో వచ్చే వార్తలకు కూడా మంత్రులు స్పందించాలని, లేకపోతే అందులో వచ్చే వార్తలు నిజమని ప్రజలు భావించే అవకాశముంటుందని, ఆ ఛాన్స్ ఎవరూ తీసుకోవద్దని అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు ముందుండాలని కూడా చంద్రబాబు మంత్రులను ఆదేశించారు.



### ఏడాది పాలనపై బాగుందనే ఫీలింగ్

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. ఈ ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే కూటమి ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించడం లేదు. ఏడాది మాత్రమే కావడంతో ప్రజలు ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. అదే సమయంలో జగన్ ఐదేళ్ల పాలనతో బేరీజు వేసుకుని చూస్తే ఇటు పరవాలేదని చెప్పలేని పరిస్థితి. అటు బాగా లేదని అనలేని స్థితి ఉంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ప్రతి ఒక్కరి మనసులో అభివృద్ధి జరగాలని ఆశిస్తారు. అదే సమయంలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఉండాలని భావిస్తారు. అయితే ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజల అంచనాలు, ఆలోచనలు అందుకోలేకపోయిం దన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. రోడ్లు బాగుండాలని కోరుకుంటారు. పరిశ్రమలు రావాలని అనుకుంటారు. పది మందికి ఉపాధి అవకాశాలు దక్కాలని ఆశిస్తారు. నిరుద్యోగ సమస్య లేకుండా తక్కువ ధరలకు నిత్యావసరాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సహజంగా కోరుకుంటారు. ఈ విషయాల్లో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులే పడతాయి. ఎందుకంటే వచ్చిన వెంటనే రహదారులను మరమ్మతులు చేశారు. పరిశ్రమలు కూడా ఒక్కొక్కటి వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగయితాయన్న భావన ప్రజల్లో ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో నిధులు సమకూరడంతో పాటు పరిశ్రమలు కూడా త్వరగానే వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. అయితే మిగిలిన తొమ్మిది నెలల్లో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుంటే పరవాలేదని పించేలా ఉందని ప్రజలు అంటున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలపై మాతరం పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు పెదవి విరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛను నాలుగు వేల రూపాయలకు పెంచడం ఒకే. అదే సమయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందచేస్తున్నారు. అంతకు మించి రైతులకు, మహిళలకు, విద్యార్థులకు సంబంధించిన పథకాలను గ్రౌండ్ చేయలేకపోవడంతో ఒకింత ఆ వర్గం ప్రజలు మాత్రం పెదవి విరుస్తున్నారు. జగన్ హయాంలో తమ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఉండేవని, కానీ కూటమి సర్కార్ ఏర్పాటయిన ఏడాదిలో అకౌంట్ లోకి పైసా పడకపోవడంపై ఒకింత అసంతృప్తి కనిపిస్తుంది. కానీ చంద్రబాబు మాత్రం గత ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, వరసగా అన్ని పథకాలను అమలు చేస్తామని, ఇచ్చిన హామీలతో క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పడం ఒకింత ఊరటనిచ్చే అంశమే. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అందచేయనున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేస్తామని ప్రకటించారు. కానీ ఒకేసారి కాకుండా విడతల వారీగా జమ చేస్తామని చెప్పడం ఒకింత ప్రజల్లో అసహనంకలుగుతుంది. రెండు నుంచి మూడు వేలు వస్తే ఉపయోగం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందిస్తుండటంతో రానున్న కాలంలో ఈ ఒపీనియన్ లో మార్పు వచ్చే అవకాశముందన్న భావనలో టీడీపీ నేతలున్నారు.

# ఇమేజ్ పెరిగిందా...డ్యామేజ్ అయిందా

**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన అధినేతగా జనంలోకి వచ్చి అధికారాన్నిచేపట్టిన పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈరోజుకు గత ఏడాది ఎన్నికల ఫలితాలు వచ్చాయి. జనసేనకు హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు వచ్చింది. ఇరవై ఒక్క అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ గెలిచారు. దాదాపు పదిహేడు శాతం ఓటు బ్యాంకును కూడా సొంతం చేసుకుంది. తర్వాత చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టారు. కీలకమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖతో పాటు తనకు అత్యంత ఇష్టమైన అటవీ శాఖను అడిగి మరీ తీసుకున్నారు. తనతో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కేబినెట్ లో అవకాశం కల్పించారు. తొలిసారి మంత్రి పదవి తీసుకోవడంతో కొన్ని రోజుల పాటు తనకు అప్పగించిన శాఖలపై పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి అధ్యయనం చేశారు. కేరళలో ఉన్న ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి కృష్ణతేజ్ ను తన టీంలోకి తెచ్చుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. గ్రామాల్లో రహదారులు, మంచినీటి సమస్యలను ప్రధానంగా తొలగించేందుకు ఒకింత పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెప్పాలి. పంచాయతీలకు నిధులు విడుదల చేయించడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులను నిర్మించి అటవీ పుత్రులకు అండగా తాను ఉన్నానన్న భరోసాను పవన్ కల్యాణ్ ఇవ్వగలిగారు. ఇక ఏనుగుల దాడి నుంచి పంటలను రక్షించేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెప్పించడంలో కీలకంగా వ్యవహరించారు.ఇక ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో పవన్ కల్యాణ్ కొన్ని నిర్ణయాల పట్ల మౌనంగా ఉండటం, ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోవడం ఒకింత ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేస్తుందనే చెప్పాలి. పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, తాను పవర్ లోకి వస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ప్రశ్నించే వారు ఎక్కువయ్యారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చినట్లు తనకు తాను ప్రకటించుకున్న పవన్ కల్యాణ్ ప్రశ్నల గురించి మానేశారు. ఆయన ప్రభుత్వ నిర్ణయాలకు తలూపటమే ఇప్పుడు విమర్శలకు తావిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇస్తున్న ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి పాటుపడకపోవడంపై పవన్ మౌనాన్ని సోషల్ మీడియాలో చాలా మంది తప్పుపడుతున్నారు. . నిజానికి ప్రభుత్వంలో ఉండి బహిరంగంగా విమర్శించడానికి అవకాశం లేదు. అంతర్గత సమావేశాల్లోనే తనకున్న అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది. చంద్రబాబు కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండి బహిరంగంగా విమర్శలు చేస్తే అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది. ఎవరైనా ఇలాగేనే చేస్తారు. కానీ పవన్ కల్యాణ్ అంతర్గత సమావేశాల్లోనూ తలూపి రావడం వల్లనే ఈ విమర్శలు ఎక్కువయ్యాయని అంటున్నారు. ఆయన గత ఎన్నికల సందర్భంగా మాట్లాడిన మాటలు, ఇచ్చిన హామీలను ట్రోల్ చేస్తూ వైసీపీ నేతలు పవన్ కల్యాణ్ వెంట పడుతున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ నిజాయితీగా ఉన్నప్పటికీ, తన శాఖల విషయంలో మంచి పురోగతి సాధించినప్పటికీ ప్రశ్నించడం మానేసి ప్రజల్లో చులకనయ్యారంటున్నారు.

# దారి మళ్లుతున్న రేషన్ బియ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**

రేషన్ సరకులు పక్కదారి పట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే రేషన్ షాపుల్లోనే నేరుగా రేషన్ ఇస్తోంది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ బియ్యం వద్దు అన్న వాళ్లకు నిత్యవసర సరకులు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇలా చేయడం వల్ల బియ్యం పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయం తెలిసిందే. ఎన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నా చట్టాల్లోని లోపాలని వినియోగించుకొని కేటుగాళ్లు తప్పించుకుంటున్నారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయడం వల్ల ఇలాంటి దందా విపరీతంగా పెరిగిపోయిందని ప్రభుత్వం షాపుల ద్వారా పంపిణీ చేపట్టింది. కానీ ఇలా పంపిణీ చేపట్టిన తొలి రోజే భారీ సంఖ్య రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. రేషన్ బియ్యం మాఫీ వెనుకాల ఉన్న వారి ఎత్తులు ఒక రకంగా ఉంటే... రేషన్ బియ్యం అవసరం లేని వాళ్లు వాటిని అమ్ముతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ మధ్య వివిధ ప్రాంతాల్లో తిరిగి ప్రజలతో మాట్లాడిన శాసనసభా కమిటీ కీలక సూచనలు చేసింది. ఆరోగ్యశ్రీ తోపాటు ఇతర ప్రభుత్వ పథకాల కోసం కొందరు రేషన్ కార్డు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి వారికి రేషన్ అవసరం లేదని అందుకే వారు ఆ రేషన్ తీసుకొని అమ్మేయడమో లేదా రేషన్ డీలర్‌కు వదిలేయడంతో వాళ్లు అమ్ముకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికెట్టేందుకు కేవలం ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యశ్రీ కోసమే రేషన్ కార్డు తీసుకుంటున్న వారికి వేరే కార్డు ఇస్తే సరిపోతుందన్నారు. ఆరోగ్య శ్రీకు వేరుగా కార్డు ఇస్తే వాళ్లకు రేషన్ కార్డు కట్ చేయవచ్చని తెలిపారు. ఫలితంగా రేషన్ పక్కదారి పట్టే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. వారి సూచనలు పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం నేరుగా రేషన్ కార్డు కట్ చేస్తే వ్యతిరేకత వస్తుందని ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తోంది. అలాంటి వారందరి నుంచి ముందే సమాచారం సేకరించి వారికి నిత్యవసర సరకులు ఇవ్వబోతున్నారు. బియ్యంం వద్దంటే వారికి కందిపప్పు, నూనెతోపాటు ఇతర సరకులు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడినప్పటికీ అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని అంటున్నారు. నలుగురు ఉండే కుటుంబంపై ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చు పెడుతుంది. అదే ఖర్చు నిత్యవసరాలు ఇవ్వగలిగితే వారికి కూడా మేలు జరుగుతుందని అంచనా వేస్తోంది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు అభిప్రాయసేకరణ చేసిన తర్వాత ఇంప్లిమెంట్ చేయనున్నారు. భవిష్యత్‌లో సన్నబియ్యం కూడా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉన్నట్టుంది. అప్పుడు మాఫియా మరింత రెచ్చిపోతుందని ఇప్పటి నుంచే దాన్ని కట్టడి చేయాలనే ఆలోచన ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక్కడ రేషన్ బియ్యాన్ని బ్లాక్‌లో కొంటున్న వాళ్లంతా వాటిని పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసుకున్నారు.



## ఆర్సీబీ విజయోత్సవాలు అంత హడావుడిగా ఎందుకు నిర్వహించారు?: మదన్‌లాల



**హైదరాబాద్ పెన్ పవర్:** చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సరైన ప్రణాళిక లేకుండా అంత హడావుడిగా ఈ కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని భారత మాజీ క్రికెటర్ మదన్‌లాల్ ప్రశ్నించాడు. ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 18వ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది. ఇదే వారికి తొలి టైటిల్. ఈ నేపథ్యంలో బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ యాజమాన్యం ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. అయితే మైదానం వెలుపల తొక్కిసలాట చోటుచేసుకుని 11 మంది మృతి చెందారు. పలువురు గాయాలపాలయ్యారు. ఈ దుర్ఘటనపై 1983 వరల్డ్ కప్ గెలిచిన నాటి భారతజట్టులో (%ఱఎఖ ×అఎఖు%) సభ్యుడైన మదన్‌లాల్ స్పందించాడు. విజయోత్సవ ఏర్పాట్లు అస్తవ్యస్తంగా ఉన్నాయంటూ ఆర్సీబీని తప్పు బట్టాడు. అంత హడావుడిగా ఈ కార్యక్రమాన్ని ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించాడు. 'మీరు గత రాత్రి అహ్మదాబాద్‌లో సంబరాలు చేసుకున్నారు. మరుసటి రోజే బెంగళూరులో గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించడానికి ఇంత తొందరపాటు ఎందుకు? సరైన ప్రణాళిక లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించడం వల్ల అనవసరంగా పదకొండు మంది తమ ప్రాణాలు కోల్పోయారు' అని మదన్ లాల్ ఆవేదన వ్యక్తం చేశాడు. చిన్నస్వామి స్టేడియంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడంతో తమ అభిమాన క్రికెటర్లను చూడటానికి లక్షల సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. కానీ స్టేడియం సామర్థ్యం కేవలం 35 వేలు. దీంతో మైదానం వెలుపల తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 11 మంది మృతి చెందగా, దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు. ఈ విషయం తెలియడంతో నిర్వాహకులు వేడుకను 20 నిమిషాలకు కుదించి, ముగించారు.

ఇది ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం కాదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివరణ ఇచ్చారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ విజయోత్సవం జరిగిందని తెలిపారు. బెంగళూరు జట్టు కాబట్టి తాము కార్యక్రమంలో పాల్గొన్నామని ఆయన విలేకరులతో అన్నారు.

# ఇద్దరూ ఇద్దరే..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో అత్యంత గొప్ప కెప్టెన్‌గా పేరున్న మహేంద్రసింగ్ కొన్నేళ్ల ముందే పగ్గాలు వదిలేశాడు. ఈ సీజన్‌కు తాత్కాలికంగా సారథ్య బాధ్యతలు నిర్వర్తించినా తనదైన ముద్ర వేయలేకపోయాడు. రోహిత్ శర్మ గత సీజన్లోనే కెప్టెన్సీకి దూరమయ్యాడు. కోహ్లి తనకు తానుగా మూడేళ్ల ముందే పగ్గాలు వదిలేశాడు. దిగ్గజ స్థాయి ఆటగాళ్లు ఒక్కొకరుగా కెప్టెన్సీకి దూరమైన ఐపీఎల్‌లో ప్రస్తుతం యువ సారథులదే హవా. ముఖ్యంగా ఈ సీజన్లో ఇద్దరు కుర్ర కెప్టెన్లు అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొన్నారు. ఇప్పటికే సారథిగా తానేంటో రుజువు చేసుకున్న ఓ కెప్టెన్, ఈసారి మరింత రాటుదేలితే.. మరో కెప్టెన్ అరంగేట్రంలోనే అదరగొట్టేశాడు. ఆ ఇద్దరే శ్రేయస్ అయ్యర్, రజత్ పాటీదార్.ఐపీఎల్ ఆరంభమవుతుంటే.. టైటిల్ గెలిచే జట్టేది, ప్లేఆఫ్స్ చేరే జట్లేవి అన్న అంచనాలు మొదలవుతాయి. కప్పు గెలవడం సంగతి అటుంచితే.. చాలా ఏళ్లుగా ప్లేఆఫ్స్ చేరగల జట్టుగానూ ఎవ్వరూ పరిగణించని టీమ్ ఏదైనా ఉందీ అంటే.. అది పంజాబే! 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఆ జట్టు ఒక్కసారే ఫైనల్ ఆడింది. ఓసారి సెమీస్ చేరింది. దశాబ్ద కాలంగా అసలు ప్లేఆఫ్స్ ముఖమే చూడలేదు. అలాంటి జట్టు ఈసారి లీగ్ దశను అగ్రస్థానంతో ముగించింది. సూపర్ ఫామ్‌లో ఉన్న ముంబయిని ఓడించి ఫైనల్లోనూ అడుగుపెట్టింది. తుది పోరులోనూ స్ఫూర్తిదాయక ప్రదర్శనతో టైటిల్‌కు అత్యంత చేరువగా వచ్చింది. కానీ స్వల్ప తేడాతో కప్పును కోల్పోయింది. పంజాబ్ ఇంత గొప్ప ప్రదర్శన చేయడంలో శ్రేయస్ అయ్యర్ పాత్ర అత్యంత కీలకం. పంజాబ్ కప్పు గెలవకపోయినా.. శ్రేయస్ సారథ్యంలో ఒక ఛాంపియన్ జట్టులాగే ఎదిగిందన్నది స్పష్టం. ఎన్నో ఏళ్ల నుంచి జట్టులో మార్పులు చేర్పులు చేస్తున్నా పెద్దగా ప్రభావం చూపలేకపోయిన పంజాబ్.. శ్రేయస్‌కు బాధ్యతలు అప్పగించడంతో ఊహించని స్థాయికి చేరుకుంది. ఈ సీజన్‌కు ముందు పంజాబ్ జట్టును చూస్తే ఓ మోస్తరుగా అనిపించిందంతే. శ్రేయస్ అయ్యర్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టాయినిస్, చాహల్, అర్ష్‌దీప్ సింగ్‌లను మినహాయిస్తే పేరున్న అంతర్జాతీయ స్టార్లు కనిపించలేదు. వీరిలోనూ మ్యాక్సీ, చాహల్ ఫామ్ అంత గొప్పగా లేదు. స్టాయినిస్ ఒకట్రెండు మ్యాచ్‌ల్లో మినహా మెరిసింది లేదు. అయినా పంజాబ్ నిలకడగా విజయాలు సాధించింది. బ్యాటింగ్‌లో తాను ముందుండి నడిపిస్తూ.. ఇంకా అంతర్జాతీయ క్రికెట్ ఆడని ప్రభ్‌సిమ్రన్, ప్రియాంశ్ ఆర్య, శశాంక్ సింగ్, నేహాల్ వధేరా, విజయ్ కుమార్ వైశాఖ్, హర్‌ప్రీత్ బ్రార్ లాంటి కుర్రాళ్లను సమర్థంగా ఉపయోగించుకుంటూ శ్రేయస్ జట్టును తిరుగులేని స్థితిలో నిలబెట్టాడు. ఈ సీజన్లో పంజాబ్ భారీ స్కోర్లు చేసి గెలవడమే కాదు.. ప్రత్యర్థి జట్లను స్వల్ప స్కోర్లకు కట్టడి చేసింది. కోల్‌కతాతో మ్యాచ్‌లో 111 పరుగులకే ఆలౌటైనా సరే.. ప్రత్యర్థిని 95 పరుగులకే కుప్పకూల్చి విజయం సాధించింది. ఇక్కడే శ్రేయస్ కెప్టెన్సీ పనితనం అర్థమవుతుంది. శ్రేయస్ మీద వేలంలో పంజాబ్ రూ.26.75 కోట్లు పెట్టినపుడు అంత ధరా అనుకున్నారంతా! కానీ ఆ రేటుకు మించిన ప్రదర్శనతో పంజాబ్ రాత మార్చేశాడు. దిల్లీకి కెప్టెన్ అయిన తొలి సీజన్లోనే ప్లేఆఫ్స్‌కు చేర్చడమే కాదు.. ఇంకో ఏడాది ఫైనల్‌కూ తీసుకెళ్లిన ఘనత శ్రేయస్ సొంతం. ఇక పదేళ్ల విరామం తర్వాత నిరుడు కోల్‌కతాకు కప్పు సాధించి పెట్టిందీ శ్రేయసే. అయినా ఆ రెండు జట్లలో అతడికి సరైన గౌరవం దక్కలేదు. ఆ జట్లను ఉత్తమ స్థితికి తీసుకెళ్లాక అతను బయటికి రావాల్సి వచ్చింది. దీంతో పంజాబ్ పగ్గాలందుకున్నాక తనేంటో చూపించాలన్న కసి అతడిలో స్పష్టంగా కనిపించింది. ఈ ఐపీఎల్‌లో కెప్టెన్‌గా శ్రేయస్ నైపుణ్యాలు చూశాక అతణ్ని భవిష్యత్ భారత కెప్టెన్‌గా అభివర్ణిస్తున్నారు. రోహిత్ తర్వాత వన్డే పగ్గాలు తనకే దక్కాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాక శ్రేయస్‌కు టెస్టు, టీ20 జట్లలోనూ చోటివ్వాలనే డిమాండ్లూ ఊపందుకున్నాయి.

మూడేళ్ల ముందు వేలంలో అమ్ముడవని ఆటగాడు.. ఇప్పుడు ఓ జట్టుకు కెప్టెన్ అయి, తొలి సీజన్లోనే కప్పు సాధించిపెట్టడం అంటే సామాన్యమైన విషయం కాదు. ఈ అరుదైన ఘనతే సాధించాడు రజత్ పాటీదార్. అతను ఇంకేదైనా జట్టును విజేతగా నిలిపితే మరీ విశేషంగా అనిపించేది కాదేమో. కానీ తొలి టైటిల్ కోసం 18 ఏళ్లుగా నిరీక్షిస్తున్న బెంగళూరుకు టైటిల్ అందించడంతో దేశవ్యాప్తంగా అతడి పేరు మార్మోగిపోతోంది. కోహ్లి పదేళ్లకు పైగా శ్రమించినా సాధ్యం కానిది.. కుంబ్లే, ద్రవిడ్, డుప్లెసిస్ లాంటి మేటి ఆటగాళ్లు ప్రయత్నించి విఫలమైంది.. రజత్ కెప్టెన్సీ అందుకున్న తొలి ఏడాదే సాధించాడు. మూడేళ్ల ముందు రజత్ పరిస్థితి చూస్తే.. అతను ఇప్పుడిలా ఛాంపియన్ కెప్టెన్ అవుతాడనే ఊహ కూడా ఎవరికీ వచ్చి ఉండదు. 2022 వేలంలో అతను అమ్ముడవనే లేదు. అంతకుముందు సీజన్లో రజత్.. ఆర్సీబీకి ఆడాడు. తర్వాతి సీజన్‌కు అతణ్ని అట్టిపెట్టుకుంటామన్న ఫ్రాంఛైజీ.. వేలంలో కూడా కొనుక్కోలేదు. వేరే ఆటగాడు గాయపడితే ప్రత్యామ్నాయం కింద అతణ్ని ఎంచుకుంది. అయితే ఆ సమయంలో ఆ జట్టులోకి వెళ్లొద్దని అనుకున్నాడట పాటీదార్. కానీ తర్వాత మనసు మార్చుకున్నాడు. సీజన్ మధ్యలో వచ్చి మెరుపు సెంచరీ బాదడంతో ఆర్సీబీ అతడి విలువను గుర్తించింది. తర్వాతి సీజన్లో గాయం వల్ల ఆడలేకపోయినా.. గత ఏడాది అతణ్ని అట్టిపెట్టుకుంది. ఈసారి ఏకంగా కెప్టెన్‌ను చేసింది. రజత్‌ను కెప్టెన్‌గా ప్రకటించినపుడు ఆర్సీబీ అభిమానుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. తనకా స్థాయి లేదన్నట్లు మాట్లాడారు. రజత్‌లో కూడా రెండేళ్ల ముందు కెప్టెన్సీ చేయగలన్న నమ్మకమే లేదట. దీని గురించి మధ్యప్రదేశ్ కోచ్ చంద్రకాంత్ పండిట్ ఒక సందర్భంలో చెప్పాడు. "రెండేళ్ల క్రితం మధ్యప్రదేశ్ సారథ్యం తీసుకోవాల్సిందిగా పాటీదార్‌ని కోరాను. కానీ అప్పుడు అతడు చాలా బెరుకుగా కనిపించాడు. పొదుపుగా మాట్లాడుతూ ఎక్కువగా ఎవరితోనూ కలవని కెప్టెన్సీ చేయగల సత్తా తనకుందని అనుకొని ఉండడు. గతేడాది తానే స్వయంగా వచ్చి సారథ్యం చేస్తా అని చెప్పాడు. ముస్తాక్ అలీ టోర్నీలో జట్టును ఫైనల్ చేర్చాడు" అని పండిట్ తెలిపాడు. ఆ అనుభవంతోనే పాటీదార్.. ఆర్సీబీని నడిపించగలనన్న నమ్మకం వచ్చి ఉండొచ్చు. కోట్లమంది అనుసరించే, భారీ అంచనాలుండే జట్టుకు సారథ్యం వహించే బాధ్యతను తీసుకోవడమే పెద్ద సవాల్. ఆ సవాలును స్వీకరించి జట్టు రాతను మార్చేశాడు పాటీదార్. అంచనాల ఒత్తిడి వల్లో ఏమో కోహ్లి సహా గత కెప్టెన్లందరూ తీవ్ర ఒత్తిడికి గురయ్యేవారు.

## మేఘా శుక్లా: ది ఎరా ఆఫ్ ఆషికీ లైవ్స్ ఆన్



## సుశాంత్ ఈసారి గట్టి ప్లానింగ్ తోనే..!



అక్కినేని ఫ్యామిలీ హీరో సుశాంత్ 2021 లో ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమా చేశాడు. ఆ తర్వాత గ్యాప్ తీసుకున్నాడు. అల వైకుంఠపురములో, భోళా శంకర్, రావణాసుర సినిమాల్లో నటించినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. అందుకే ఆఫ్టర్ షార్ట్ గ్యాప్ మళ్లీ తన సోలో సినిమాతోనే రాబోతున్నాడు సుశాంత్. ఈసారి యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్నాడని తెలుస్తుంది. సుశాంత్ 10వ సినిమా అప్డేట్ అతని బర్త్ డే మార్చి 18న వచ్చింది. ఈ సినిమాను పృధ్విరాజ్ చిట్టేటి డైరెక్ట్ చేస్తున్నాడు. సంజీవని క్రియేషన్స్ బ్యానర్ లో వరుణ్ కుమార్, రాజ్ కుమార్ కలిసి ఈ మూవీ నిర్మిస్తున్నారు. మిస్టరీ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో సుశాంత్ 10వ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సుశాంత్ ఈ ప్రాజెక్ట్ విషయంలో చాలా గట్టి ప్లానింగ్ లోనే ఉన్నాడని తెలుస్తుంది. ఫస్ట్ లుక్ తోనే సుశాంత్ అదరగొట్టాడు. హీరోగా కాస్త గ్యాప్ ఇచ్చి స్టార్ సినిమాల్లో వెయిట్ ఉన్న పాత్రలు వేస్తూ వచ్చాడు. ఐతే అవేవి సుశాంత్ కి సంతృప్తిని ఇవ్వలేదు. ఆడియన్స్ కూడా సుశాంత్ అలా సైడ్ రోల్స్ చేయడం ఇబ్బందికరంగా ఫీల్ అయ్యారు. అందుకే ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో అదిరిపోయే కథతో వస్తున్నాడని తెలుస్తుంది. సుశాంత్ స్క్రిప్ట్ దశలోనే సినిమా గురించి చాలా ఎగ్జైట్ అవుతున్నాడని తెలుస్తుంది. అందుకే మార్కెట్ పెద్దగా లేకపోయినా ఈసారి బాక్సాఫీస్ దగ్గర తన సత్తా చాటాలని చూస్తున్నాడు. అక్కినేని హీరోల్లో సుశాంత్ కూడా తన ప్రయత్నాలు తను చేస్తున్నాడు. అప్పట్లో హీరోగా వరుస సినిమాలు చేసిన సుశాంత్ కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఐతే సినిమాలు చేస్తుంటేనే ఏదో ఒక మంచి కథ పడి సక్సెస్ వస్తుంది. అందుకే సుశాంత్ కూడా అదే పంథా కొనసాగించాలని చూస్తున్నాడు. సుశాంత్ 10వ సినిమా ఎలా ఉంటుంది. అసలు ఎలాంటి సినిమాతో వస్తున్నాడు అన్నది ఆ ప్రాజెక్ట్ నుంచి ఏదైనా టీజర్ వస్తే తెలుస్తుంది. యువ దర్శకుడిగా పృథ్వీరాజ్ ఈసారి సుశాంత్ కి సూపర్ హిట్ ఇచ్చి తీరుతా అనే కాన్ఫిడెంట్ గా ఉన్నాడట. మరి ఈ కాంబో ప్రేక్షకులను ఎంతమేరకు మెప్పిస్తుందో చూడాలి. సుశాంత్ కూడా మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కి వరుస సినిమాలు చేయాలని ఉత్సాహపడుతున్నారు.

## ప్రియాంక KD తన స్వంత రన్‌వేపై రాకింగ్ చేస్తోంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com